సూర్య 18 వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 7 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 345
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం పౌర్ణమి ఉ. 9.35 వరకు, రేవతి ఉ.3.42 వరకు, వర్జ్యం సా .4.20 నుంచి 5.51 వరకు
రాహుకాలం మ 3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.03 వరకు తిరిగి రా. 10.35 నుంచి 11.24 వరకు

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు
- 25 వేలు దాటిన నిఫ్టీ

## కటక్‌లో మళ్లీ పేట్రేగిన హింస



6 లో

- ఒడిశాలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు-
- 8మంది పోలీసులతో సహా 25మంది గాయాలు
- ఇంటర్నెట్ సేవలు బంద్-36 గంటల కర్ఫ్యూ

ఇటీవల దుర్గా మాత నిమజ్జన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణలు జరిగిన తర్వాత ఒడిశాలోని కటక్?లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆదివారం బైక్? ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పోలీసులు, ఓ సంస్థ సభ్యులు మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలో 25మంది గాయపడ్డారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# సుప్రీం చీఫ్‌పై దాడికి యత్నం

- సిజెఐ పై చె ప్పులు విసిరేందుకు ఓ న్యాయవాది ప్రయత్నం
- సనాతన ధర్మాన్ని ఎద్దేవా చేసారంటూ ఆరోపణలు
- కొందరు న్యాయవాదులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం
- జరిగిన ఘటనపై సర్వత్రా ఆగ్రహం



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లో ప్రధాన న్యాయమూర్తిపై సోమవారం దాడికి యత్నం కలకలం రేపింది. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై చెప్పులు విసిరేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించారు. తోటి లాయర్లు, సీజేఐ భద్రతా సిబ్బంది ఆయన్ని అడ్డుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి ఓ కేసు విచారిస్తుండగా.. న్యాయవాది డయాస్ వద్దకు వెళ్లి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ న్యాయవాదిని బయటకు తీసుకెళ్లారు.

వివరాలు-6లో

# మరో దంగల్

- బిహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- నవంబర్ 22లోపు ముందే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి
- పోలింగ్ తేదీల వివరాలను వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

బీహార్లో ఎన్నికల బెల్ మోగింది. నవంబర్ 22లోపు ముందే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.. ఈ మేం`కు ఎన్నికల సంఘం పోలింగ్ తేదీల వివరాలను సోమవారం వెల్లడించింది. 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.. బిహార్ అసెంబ్లీ 2025 నవంబర్ 22తో ముగుస్తుంది. బిహార్ లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నా యి.. 14న కౌంటింగ్ జరుగుతుందని సీఈసీ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.



6 లో

## యుఎస్‌తో సమస్య పరిష్కారం కావాల్సి ఉంది

- కౌటిల్య ఆర్థిక సదస్సు- మీటింగ్లో జైశంకర్ కీలక వ్యాఖ్యలు

6 లో

## వైద్యరంగంలో ముగ్గురికి నోబెల్



## సుప్రీంకోర్టులో రేవంత్ సర్కార్‌కు ఊరట



3 లో

- బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సర్వోన్నత న్యాయ స్థానం
- హైకోర్టులో పెండింగ్ లో ఉన్నందున విచారణకు స్వీకరించ లేమని స్పష్టీకరణ
- హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చినట్లు పిటిషనర్ల వెల్లడి
- స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని సుప్రీం సూటి ప్రశ్న

సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టి వేసింది. హైకోర్టులో పెండిరగ్ లో ఉన్నందున విచారణకు స్వీకరించ లేమని పేర్కొంది. మరోవైపు, హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చినట్లు పిటిషనర్ తెలిపారు. స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం పిటిషన్‌ను కొట్టేసింది.

## మేధోమథనంతో మరింత మెరుగైన సేవలు

- పౌర సేవల్లో సంతృప్తి స్థాయే ముఖ్యం
- ప్రభుత్వ శాఖల పనితీరుపై నెలవారీ ఆడిట్ జరగాలి
- వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి
- ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన

వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేధోమథనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్థసారధి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయి పెంచడంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.



2 లో

## అంతా ఇంతే!




నగదు లావాదేవీలు వద్దు చెల్లింపులు ఆన్ లైన్ లో చేయండి

## బీసీలు భరతమాత బిడ్డలే

- రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసమే మా పోరాటం
- రిజర్వేషన్లు వ్యతిరేకించడం సరియైంది కాదు
- అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు మేము వ్యతిరేకించలేదు
- దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..అన్ని రంగాల్లో అట్టుడుగునే
- 42 శాతం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..సుప్రీంకోర్టులో వేసిన కేసు డిస్మిస్ హర్షనీయం
- జర్వేషన్లను వ్యతిరేకిస్తూ మాధవరెడ్డి వేసిన కేసును ఛాలెంజ్ చేసిన
- హైకోర్టులో ఇంప్లీట్ కేసు దాఖలు.. ఈనెల 8న విచారణ
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

బీసీలు భరతమాత బిడ్డలే అని, రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసమే మా పోరాటం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..ఏ ఒక్క రంగంలో కూడా న్యాయం జరుగలేదని, ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్లో బీసీల కోర్ కమిటీ సమావేశం జరిగింది. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేతలు కోలా జనార్ధన్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్ తదితర నేతలు పాల్గొన్నారు.



7 లో

## పోలవరం నిర్వాసితులకు పునరావాసం

- ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో ఏపీ మంత్రి నిమ్మల భేటీ
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి



ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో భేటీ అయిన అనంతరం ఆయన ఈ విషయాలు వెల్లడించారు.కేంద్ర మంత్రి పాటిల్తో జరిగిన సమావేశంలో పోలవరం పనుల పురోగతి, పెండింగ్లో ఉన్న డిజైన్ల అనుమతులపై చర్చించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

వివరాలు-2లో

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- 14న ఓట్ల లెక్కింపు
- ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రకటించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ.సుధర్శన్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లిహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 21 నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ. ఈ నెల 22న నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 24 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. వచ్చే నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు చేపడతారు.



3 లో

# మేధోమధనంతో మరింత మెరుగైన సేవలు

● పౌర సేవల్లో సంతృప్తి స్థాయే ముఖ్యం ● ప్రభుత్వ శాఖల పనితీరుపై నెలవారీ ఆడిట్ జరగాలి ● వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి ● ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన ● డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని నిర్ణయం



అమరావతి, అక్టోబరు 6: వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేధోమధనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు.
వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయి పెంచడంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజల నుంచి ఐవీఆర్ఎస్తో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా వెల్లడిస్తున్న అభిప్రాయాల్లో సానుకూలత ఏ స్థాయిలో ఉంది, అసంతృప్తి ఎక్కడెక్కడ ఉందన్న సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. తద్వారా సమస్య మూలాలను కనుగొని వాటిని వేగంగా పరిష్కరించటం ద్వారా ప్రజల్లో సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరుచుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ డేటా లేక్లో అపారమైన సమాచారం నిక్షిప్తమై ఉందని తద్వారా డేటా ఆధారిత నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రం యూనిట్గా ప్రభుత్వం 19 విభాగాల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రతీ రోజూ దృష్టి సారించాలని అలాగే ప్రతీ 15 రోజులకూ ఒకసారి సమాచార సేకరణ చేయాలని సూచించారు. వీటిపై ప్రతీ నెలా ఆడిట్ నిర్వహించి ప్రతీ మూడు నెలలకూ ఓ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. దీనికోసం రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గం స్థాయిలో సమాచారం తీసుకుని విశ్లేషించాలని పేర్కొన్నారు. 15 నెలలుగా ప్రజల్లో సంతృప్తి స్థాయి క్రమంగా మెరుగు పడుతోందని ఇది మరింత పెరగాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవల్లో ప్రజలు ఎలా స్పందిస్తున్నారన్నదే ప్రధాన అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా రెవెన్యూ రికార్డులు తారుమారై వివాదాలు పెరిగాయని... వాటిని సరిచేస్తున్నట్టు సీఎం తెలిపారు.

**ప్రధాని మోదీ చేతుల మీదుగా డ్రోన్ సిటీ శంకుస్థాపన :** ప్రజలకు అందిస్తున్న సేవల ప్రమాణాలను మెరుగుపరుచుకుని సంతృప్త స్థాయిని పెంచుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ఉద్యోగుల పనితీరు విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో నైపుణ్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందడం లేదని, అలాంటివారి అర్హతలు పరిశీలించి వారు కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు పొందేలా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్న 730 సేవల వినియోగం మరింతగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా సులభంగా అందుతాయనే భావన ప్రజల్లో విస్తృతమైతే ఎక్కువగా వినియోగించే ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి తగినట్టుగా ప్రజల్లో అవగాహన మరింత పెంచాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేటు వినియోగం కూడా పెరిగేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ డ్రోన్ల వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న దృష్ట్యా డ్రోన్ సిటీకి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సీసీ కెమెరాలను ట్రాఫిక్ సహా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు.

## పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టండి

ట్రాఫిగురా సీఈవో సచిన్ గుప్తాతో మంత్రి నారా లోకేష్ భేటీ!



ముంబయి: లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా సీఈవో సచిన్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో భేటీ అయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వి243.2 బిలియన్ డాలర్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన ట్రాఫిగురా... ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ తో వి1.4 బిలియన్ డాలర్ల విలువైన ఎల్ఎన్జీ సరఫరా ఒప్పందం చేసుకుంది. విశాఖపట్నం పోర్టు నుంచి బొగ్గు, జింక్, అల్యూమినియం వంటి వస్తువులను ఎగుమతి చేస్తోంది. ట్రాఫిగురా సంస్థ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, మెటల్, మినరల్స్, బల్క్ కమాడిటీస్ రవాణా, గ్యాస్, పవర్, రెన్యువబుల్ ఎనర్జీ, షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ట్రాఫిగురా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. భారత్ లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే కాకుండా, దేశంమొత్తం మీద 70శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో సరుకు నిల్వలకు అధునాతన వేర్ హౌసింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి. పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న ఏపీలో విద్యుత్ వాణిజ్యంలో భాగస్వామ్యం వహించండి. కాకినాడ లేదా విశాఖపట్నంలో ఎల్ఎన్జీ రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ను ఏర్పాటుచేసి గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందించండి. విశాఖపట్నం పోర్టు నుంచి ఈ ఏడాది 82.62 మిలియన్ టన్నుల సరుకు రవాణా నమోదైన నేపథ్యంలో... విశాఖలో కమోడిటీ ట్రేడింగ్ డెస్క్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి సరఫరా కాలేదు



● ఆందోళన అక్కర్లేదు ● తనిఖీలు కొనసాగిస్తున్నాం ● రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి ● డీజీ హెచ్ఎస్ సూచనల మేరకు వైద్యులు వ్యవహరించేలా అప్రమత్తం చేయాలి

అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 06 : మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో 12 మంది చిన్నారుల మరణాలకు దారితీసిన కల్తీ దగ్గు మందు సదరు కంపెనీ నుంచి రాష్ట్రానికి సరఫరా కాలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టంచేశారు. ఔషధ దుకాణాల వారికి కానీ, ప్రభుత్వాసుత్రులకు కానీ సదరు కంపెనీ దగ్గు మందు పంపిణీ జరగలేదని వెల్లడించారు. తాజా పరిణామాలపై మంత్రి సత్యకుమార్ కు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా ఇంచార్జి డైరెక్టర్ జనరల్ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరీషా నివేదికలు అందచేశారు. కల్తీ దగ్గు మందు జాడ రాష్ట్రంలో లేనందున ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్సూచనలు అనుసరించి, రెండేళ్లలోపు ఉన్న చిన్నారులకు దగ్గు, జలుబుకు సంబంధించి ద్రవరూపంలో వైద్యులు మందులు సూచించొద్దని ఆదేశాలు పంపాలని అధికారులకు తెలిపారు.

**మందుల నాణ్యతపై నిరంతర నిఘా :** "ఔషధ దుకాణాల వారికి సదరు కంపెనీ దగ్గు మందు సరఫరా జరిగినట్లు ఆనవాళ్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీల్లో కనిపించలేదు. సదరు కంపెనీ నుంచి దగ్గు మందు పంపిణీ జరిగినట్లు దుకాణాల వారి వద్ద ఇన్వాయిస్ లు కనిపించలేదు. దగ్గు మందు బాక్సులు దుకాణాల్లో కనిపించలేదు. డ్రగ్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీల పరంపర ఇంకా జరుగుతూనే ఉంది. ఔషధ నియంత్రణ పరిపాలనా డైరెక్టర్ జనరల్(%ణ+, ణజూ%) ప్రధాన కార్యాలయంలోని అధికార యంత్రాంగం నిత్యం పర్యవేక్షిస్తోంది" అని ఇంచార్జి డైరెక్టర్ జనరల్ (డిసి ఎ) గిరీషా ఆ నివేదికలో పేర్కొన్నారు.

**సింగిల్ మాలిక్యుల్ సిరప్ మాత్రమే సరఫరా :** "ప్రభుత్వాసుపత్రులకు సరఫరా చేసేందుకు కొనుగోలుచేసే మందుల్లో సదరు కంపెనీ కల్తీ మందు లేదు. రాష్ట్రంలో 4 రకాల కంపెనీల దగ్గుమందులు వాడుతున్నాం. కాంబినేషన్ ఫార్ములేషన్ కాకుండా సింగిల్ మాలిక్యుల్ సిరప్ మా సంస్థ ప్రభుత్వాసుపత్రులకు పంపిణీ చేస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో కాంచీపురంకి చెందిన కంపెనీ (శ్రీశాన్ ఫార్మస్యూటికల్స్) నుంచి 'కోల్డిఫ్' దగ్గు మందు కాంబినేషన్ రూపంలో సరఫరా జరిగింది. ఈ క్రమంలో డైఇథిలిన్ గ్లైకాల్ నిర్దిష్ట ప్రమాణాల కంటే అధిక మోతాదులో వాడిన కల్తీమందు ఆ రాష్ట్రాల్లో సరఫరా జరిగింది" అని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(%ూామీ×ణజ%) ఎండీ గిరిషా నివేదికలో వివరించారు. జిల్లా అధికారులకు ఆదేశాలు "భారత డైరెక్టర్ జనరల్ హెల్త్ సర్వీసెస్ ఆదేశాలను పంపించి, వైద్యులు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించాం. వీటి అమలు క్షేత్రస్థాయిలో ఎలా ఉందో నివేదించాలని పేర్కొన్నాం. ఫార్మసిస్టులకు కూడా అవగాహన కల్పించాలని సూచించినట్లు" రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ మంత్రికి పంపిన నివేదికలో పేర్కొన్నారు.

## టమోటా రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

● రైతులు ఆందోళన చెందొద్దు
● హామీ ఇచ్చిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30%-%40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# విద్యార్థుల కలలకు రెక్కలు

●పావలా వడ్డీకే అందరికీ విదేశీ విద్యా రుణాలు ● విదేశాల్లో చదవాలనుకునేవారికి ప్రభుత్వ హామీ ● అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడమే లక్ష్యం ● సంక్షేమ శాఖలదే 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత ● సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలోని విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో వరం ఇవ్వాలని నిర్ణయించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటీ, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని అన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులు ఐఐటీ, నీట్లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**అందరికీ నాణ్యమైన విద్య అందాా :** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సీఎం చెప్పారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బీసీ బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికి వందనం పథకం నుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్కు నిధులు ఇస్తామని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ,, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు.

**అన్నివర్గాలు బలో పేతం కావా :** సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే వెంటనే విడుదల చేయాలని... అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. ఆదరణ-3 కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఆయా కుల వృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని సీఎం అన్నారు. రజకులకు గ్యాస్తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్ లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా... అందరికీ సంక్షేమ ఫలాలు దక్కేలా... అధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తి పరచాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయ పరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిలో కొందరు విద్యార్థులు సమీక్షా సమావేశానికి ముందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం చంద్రబాబు..ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# డిప్యూటీ సీఎం పర్యటన షురూ

తొలుత పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెలలో చేపట్టే పర్యటనలకు షెడ్యూలును రూపొందిస్తున్నారు. తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్తారు. అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆసుపత్రి పాలయిన క్రమంలో ఆ పాఠశాలను పరిశీలిస్తారు. తదుపరి పిఠాపురం నియోజకవర్గంలో పర్యటన ఉంటుంది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించారు. రాజోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటన తేదీలు త్వరలో ఖరారు చేస్తారు.ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆ ప్రాంత జన సైనికులు, వీర మహిళలు, నాయకులతో భేటీ అవుతారు.

# పోలవరం నిర్వాసితులకు పునరావాసం

● ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో ఏపీ మంత్రి నిమ్మల భేటీ
● 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
● 2027 మార్చి కల్లా నిర్వాసితుల పునరావాసం పూర్తి చేస్తామని హామీ



ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో భేటీ అయిన అనంతరం ఆయన ఈ విషయాలు వెల్లడించారు.కేంద్ర మంత్రి పాటిల్తో జరిగిన సమావేశంలో పోలవరం పనుల పురోగతి, పెండింగ్లో ఉన్న డిజైన్ల అనుమతులపై చర్చించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారని, ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేస్తున్నామని వివరించినట్లు చెప్పారు. ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు రావాలని కోరగా, బీహార్ ఎన్నికల తర్వాత వస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాసంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని మంత్రి నిమ్మల వివరించారు. 2026 మే నెలాఖరు నాటికి రూ.900 కోట్ల వ్యయంతో 28,946 మందికి పునరావాసం కల్పిస్తామని, 2027 మార్చి నాటికి పునరావాస ప్రక్రియను పూర్తిగా ముగిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ప్రాజెక్టు అనిశ్చితిలో పడిందని నిమ్మల రామానాయుడు విమర్శించారు. "రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేయడం, కేంద్రం హెచ్చరికలను పెడచెవిన పెట్టడం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నది. దీనివల్ల ఇప్పుడు కొత్తగా రూ.900 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని ఆయన ఆరోపించారు. గత ఐదేళ్లలో 17 నెలల పాటు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనుల్లో వేగం పెరిగిందని పేర్కొన్నారు. పోలవరం పూర్తయితే 7.2 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందడంతో పాటు, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి గుర్తుచేశారు .

## 10న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల డిఏపై చర్చ

● క్యాబినెట్ ఎజెండాలో డిఏ అంశాన్ని. చేర్చిన ప్రభుత్వం
● వైకాపా హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి ఎదురవుతోంది. ఇదే విషయాన్ని ఇప్పటికే ఉద్యోగ సంఘాల నేతలు పలుమార్లు బహిరంగంగానే చెప్పేస్తున్నారు. ఈ మేరకు తమపై ఉద్యోగుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉందని కూడా ప్రకటించారు. అలాగే దసరా సందర్భంగా కనీసం డీఏ బకాయిలు అయినా ప్రకటించాలని కూడా ప్రభుత్వం స్పందించలేదు.ఈ నేపథ్యంలో ఉద్యోగులు ఈ నెలలో ఆందోళనలకు తెరలేపేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలొస్తున్నాయి. దీంతో ప్రభుత్వం అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 10న జరిగే కేబినెట్ భేటీలో ఉద్యోగుల డీఏ బకాయిలపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకుంటారని చెప్తున్నారు. ఈ మేరకు కేబినెట్ భేటీ అజెండాలో ఉద్యోగుల డీఏ అంశాన్ని కూడా చేరుస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఉద్యోగుల్లో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో డీఏతో పాటు పీఆర్సీ నియామకం సహా ఇతర అంశాలపైనా కేబినెట్లో చర్చిస్తారని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క డీఏ కూడా విడుదల కాకపోవడంపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అలాగే అంతకు ముందు 4 డీఏలు కూడా బకాయి ఉన్నట్లు తెలుస్తోంది.

## నిత్యం విష ప్రచారంమీదే బతుకుతున్న భూమన

● ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు ● జిరాక్స్ మిషన్ నడిపే వ్యక్తిగా జీవితాన్ని పారంభించారు. ● ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్ విమర్శలు గుప్పించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పార్టీ అబద్ధాల పునాదిగా, అసత్యాలే ఎజెండాగా నడిచే పార్టీ అని వారికి నిజాలు చెప్పే అలవాటు లేదని తీవ్రంగా విమర్శించారు. వీరు తిరుమలలో వెంకన్న స్వామి లేడనో, లక్ష్మణుడు సీతమ్మకు గీత గీయలేదనో అహల్య రాయిగా మారలేదనో కూడా చెప్పగలరని ఇదే వైసీపీ సిద్ధాంతమని ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారానికి వెనకాడని వ్యక్తి అని ఆయన గతాన్ని గుర్తు చేశారు. భూమన తన జీవితాన్ని స్వంత డబ్బులు లేకుండా, ఒక పార్ట్నర్తో కలిసి జిరాక్స్ మిషన్ నడిపే వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. భూమన భూకబ్జాలు, అవినీతి అక్రమాలు చేశారని విమర్శించారు. స్వర్ణముఖి నదిలో 11 ఎకరాలు కబ్జా చేశారని, దానిపై విచారణ జరుగుతోందని తెలిపారు. కపిల తీర్థం ఎదురుగా ఉన్న జ్ఞాన మందిరం భవనాన్ని కూడా కబ్జా చేసి, తన పీఏ పేరు మీద అద్దెకు తీసుకుని హోటల్ నడుపుతున్నారని దీనిపైనా విచారణ నడుస్తోందని పేర్కొన్నారు. అన్నమయ్య సెంటర్లో కూడా కబ్జా చేశారని ఆరోపించారు. తిరుపతిలో ఉన్న గోవింద రాజు స్వామి, కోదండ స్వామి సత్రాల్లోని 450 గదులను కూలగొట్టి డబ్బులు మళ్లించారని, అలాగే ?600 కోట్ల టెండర్లలో కూడా అవినీతి జరిగిందన్నారు. టీడీఆర్ బాండ్లలో కూడా భూమన అవినీతికి పాల్పడ్డారని, దానిపై కూడా విచారణ నడుస్తోందని పేర్కొన్నారు. భూమన అవినీతి భాగోతాలు "పాము పుట్ట"లాగా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని వ్యాఖ్యానించారు.బీ.ఆర్. నాయుడు టీవీ5, ఫార్మా కంపెనీల ద్వారా వేల మందికి ఉపాధి కల్పిస్తే, భూమన వేల మంది భూములను దోచేసిన ఘనత తన సొంతం చేసుకున్నారన్నారు. నాయుడు గారు నియామకమై సంవత్సరం అయినా ఒక్క చిన్న అవినీతి మరక కూడా లేదని ప్రశంసించారు. భూమనకి హిందూ ఆచారాలు, సంప్రదాయాల గురించి మాట్లాడే అర్హత లేదు. గతంలో కరుణాకర్ రాడికల్ స్టూడెంట్ లీడర్గా ఉన్నప్పుడు దేవుడి విగ్రహాలను ఉద్దేశిస్తూ "ఇది నల్లరాయి" రాయితో కొడితే తప్పేంటి? అని మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పరివట్టం వివాదంపై కరుణాకర్ విమర్శలను ఖండిస్తూ టీటీడీ ఆచారాలను వివరించారు. ఈవో, జేఈఓ వంటి 'సర్కార్' ఉన్నతాధికారుల కుటుంబంలో ఎవరైనా చనిపోతే, మైలు అయిన తర్వాత పరివట్టం కట్టడం సంప్రదాయం అన్నారు. బీ.ఆర్. నాయుడు గారు కేవలం శాలువా మాత్రమే కప్పారని, అది ఆచారానికి విరుద్ధం కాదని తెలిపారు. భూమన అధికారంలో ఉన్నప్పుడు ధర్మారెడ్డి గారి కొడుకు చనిపోయినప్పుడు తానే దగ్గరుండి పరివట్టం కట్టించారు. ఇప్పుడు అదే ఆచారాన్ని విమర్శించడం "గురిగింజ సామెత"లా ఉందని ఎద్దేవా చేశారు. మఠాధిపతులు, పీఠాధిపతులు, చివరికి స్వామి వారి ఉత్సవాల్లోని ఏనుగు చనిపోయినా కూడా ఆచారం ప్రకారం పరివట్టం కడతారని ఆచారాన్ని వివరించారు. వెంకటేశ్వర ఎంప్లాయిస్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్గా విరసంలో పని చేసిన తన సోదరుడు సుబ్రహ్మణ్య రెడ్డిని నియమించారు. బర్డ్స్ డైరెక్టర్గా రెడ్డప్ప రెడ్డి గారిని, బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేక అధికారిగా జయచంద్ర రెడ్డిని అన్యాయంగా నియమించారని ప్రశ్నించారు. గుడిలో పూజారులు మాత్రమే పాల్గొనే ఏకాంత సేవలోకి బయటి వ్యక్తులను తీసుకెళ్లిన ఘనత కూడా భూమనదేనని ఆరోపించారు.



"సృజనాత్మకత అంటే తెలివితేటలు ఆనందించడం."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"మీరు ఉన్న చోట, మీకు ఉన్నదానితో మీరు చేయగలిగినది చేయండి."
- థియోడర్ రూజ్‌వెల్ట్



"ఉత్తమ మార్గం ఎల్లప్పుడూ బయటపడుతుంది."
- రాబర్ట్ ఫ్రాస్ట్

# ఫార్మా రంగంలో మరో మైలురాయి

- రాష్ట్రంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన అమెరికా కంపెనీ
- హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ కంపెనీ మాన్యుఫాక్షరింగ్ హబ్
- ఇక్కడి నుంచే ప్రపంచ స్థాయి ఔషధాల తయారీ.. సేవల విస్తరణ
- సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధుల కీలక చర్చలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎల్ లిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్చరింగ్ హబ్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. అందుకు అవసరమయ్యే ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ.9000 కోట్లు) భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. ఈ నిర్ణయంతో ఎల్ లిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఎల్ లిల్లీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ చర్చల అనంతరం ఎల్ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎల్ లిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎల్ లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, అల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎల్ లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి. హైదరాబాద్లో ఈ ఏడాది ఆగస్ట్ లోనే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్ గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1961 లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారిందని, ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతున్నాయని గుర్తు చేశారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ లో ఎల్ లిల్లీ కంపెనీ విస్తరణ తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని అన్నారు. ఎల్ లిల్లీ విస్తరణ ఫార్మా రంగానికి కొత్త ఉత్తేజం అందిస్తుందని, ఇప్పటికే లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ వేగవంతమైన వృద్ధి సాధిస్తోందని అన్నారు.

టీబీ క్యాంపెయిన్‌ను

# ప్రారంభించిన గవర్నర్

- టిబి నిర్మూలనలో సమిష్టి భాగస్వామ్యం తప్పని సరి
- భారతదేశాన్ని టిబి రహితంగా మార్చే లక్ష్యంలో చేరాలని పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం నాడు హైదరాబాద్ రాజ్ భవన్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 76వ క్షయ (టీబీ ) సీల్ సేల్ క్యాంపెయిన్ను ప్రారంభించారు. గవర్నర్ తన ప్రసంగంలో టిబి సీల్ సేల్ క్యాంపెయిన్ను కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన మరియు దయగల భారతదేశాన్ని నిర్మించడానికి ఒక ఉమ్మడి నైతిక బాధ్యతగా అభివర్ణించారు. క్షయవ్యాధి ఇప్పటికీ పేదరికం, పోషకాహారం మరియు అవగాహనతో ముడిపడి ఉన్న ఒక ప్రధాన ప్రజారోగ్యం మరియు సామాజిక సవాలుగా ఉందని ఆయన అన్నారు. టిబి నిర్మూలనలో సమిష్టి భాగస్వామ్యం కోసం గవర్నర్ పిలుపునిచ్చారు . భారతదేశాన్ని టిబి రహితంగా మార్చే లక్ష్యంలో చేరాలని యువ దిగ్గజాలు, కళాకారులు, క్రీడాకారులు, ఎన్జీఓలు, కార్పొరేట్లు మరియు విద్యా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. "టిబి ముక్త్ భారత్ అంటే టిబిని నివారించడం కాదుబీ అంటే టిబిని పూర్తిగా తొలగించడం" అని ఆయన అన్నారు. తెలంగాణ క్షయవ్యాధి సంఘం అవగాహన, పరీక్షలు, పోషకాహార మద్దతు , పరిశోధనలలో నిరంతర కృషిని జిష్ణు దేవ్ వర్మ అభినందించారు. సీఎస్ఆర్ కార్యక్రమాల కింద కార్పొరేట్ మద్దతుతో ప్రతి జిల్లాలో చేతితో పట్టుకునే ఎక్స్-రే యంత్రాలను అందించే మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు. కరుణ, సహకారం మరియు నిబద్ధత ఆధారంగా క్షయ రహిత తెలంగాణ దిశగా రాజ్ భవన్ సమన్వయకర్త మరియు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం. దాన కిషోర్, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ గవర్నమెంట్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ అదనపు డైరెక్టర్ అసోసియేషన్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు రిటైర్డ్ డాక్టర్ బి. సాయి బాబు, తెలంగాణ టిబి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. బాలచంద్ర, తెలంగాణ టిబి అసోసియేషన్ జాయింట్ డైరెక్టర్ (టిబి) కార్యదర్శి (అధికారిక) డాక్టర్ ఎ. రాజేశం, తెలంగాణ క్షయవ్యాధి సంఘం సభ్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్ద పీట



- రాహుల్ ఇచ్చిన మాట ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు
- విద్య ఉపాధి, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- రెడ్డి బిడ్డ అయిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లులు పాస్ చేశాం
- సుప్రీంలో వేసిన పిటిషన్ కొట్టివేయడం హర్షనీయం
- హైకోర్టులో కూడా తీర్పు సానుకూలంగా వస్తుందని ఆశిస్తున్నా
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ, సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ ను కొట్టి వేయడం పట్ల పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ది శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. హై కోర్టులో సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్ద పీట వేస్తోంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు విద్య ఉపాధి, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం. రెడ్డి బిడ్డ అయిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లులు పాస్ చేశాము. కాని గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఆ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. గత రెండేళ్లుగా పంచాయతీలకు ఎన్నికలు జరక్కపోవడంతో..నిధుల సమస్యలు ఎదురవు తున్నాయి. కేంద్రం నుంచి నిధులు రావడం లేదు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అయితే కొందరు వ్యక్తులు దాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఆ పిటిషన్లను కొట్టేయడాన్ని స్వాగతిస్తున్నాం. హైకోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నాం. రేపు హైకోర్టు లో విచారణ ఉంది..హైకోర్టు సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాం. గత నోటిఫికేషన్ కు అనుగుణంగానే ఎన్నికలు జరుగుతాయి అని మంత్రి సీతక్క తెలిపారు.

**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం :** సిరిసిల్ల పట్టణం వెంకట్రావునగర్ లో ఇందిరా మహిళా శక్తి పథకం చీరల తయారీ ని పరిశీలించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా నేతన్నలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం సీతక్క మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకం చీరల తయారీ విధానం చూడడానికి సిరిసిల్ల వచ్చాను. పన్నెండు నెలలు పని కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. దీనిపై ముఖ్యమంత్రి తో చర్చించి పూర్తిస్థాయిలో పని కల్పించడానికి ఏం చేయాలో ఆలోచిస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాం. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మా లక్ష్యం. బస్సు ప్రయాణం ఫ్రీ చేయడమే కాదు, బస్సులకు యజమానులను చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై మేము చిత్తశుద్ధితో ఉన్నాం

- బీజేపీ ఫ్యూడలిస్టు పార్టీ..ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం
- బీజేపీ, బీఆర్ఎస్ నేతలు న్యాయ ప్రక్రియలోనూ సహకరించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ అంశంలో అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో పొన్నం మీడియాతో మాట్లాడారు. "వాస్తవంగా బీజేపీ అన్ని రకాల రిజర్వేషన్లకు వ్యతిరేకం. బీసీ రిజర్వేషన్లపై చట్ట సవరణ బిల్లు, ఆర్డినెన్స్ను అడ్డుకుంటున్నదే బీజేపీ నేతలు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆ పార్టీ నేతలు ఆమోదించి.. ఇప్పుడు మాట మారుస్తున్నారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లులను ఆమోదింపచేయాలి. బీజేపీ ఫ్యూడలిస్టు పార్టీ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. గతంలో రామచంద్రరావు హెచ్సీయూలో ఎస్సీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. శాసనసభలో మద్దతు ఇచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ నేతలు న్యాయ ప్రక్రియలోనూ సహకరించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఆర్ట్ గ్యాలరీని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలి

- సాంస్కృతిక కళాసారథుల వేతనాలు ఉద్యోగుల తరహాలోనే చెల్లిస్తాం
- ఆడియో-వీడియో స్టూడియోలో సౌండ్ ప్రూఫింగ్ పనులు చేపట్టండి
- సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నాడు ఈ మేరకు ఆర్ట్ గ్యాలరీ సాంస్కృతిక కళాసారథి సంస్థల అధికారులతో మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్ట్ గ్యాలరీని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని, దాని నిర్వహణను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఆర్ట్ గ్యాలరీని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. చిత్రకారులు, కళాకారులు దీనిని మరింత సద్వినియోగం చేసుకునేలా , కళా ప్రియులు, ప్రజలు, పర్యాటకులు ఎక్కువగా సందర్శించేలా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు, ఈవెంట్లు నిర్వహించాలని శిశానిర్ధేశం చేశారు. సాంస్కృతిక కళాసారథుల గురించి మాట్లాడుతూ, వారి వేతనాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాకారుల సేవలకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ ధర్మమని తెలిపారు. అలాగే, కళాసారథి కార్యాలయంలో ఉన్న ఆడియో-వీడియో స్టూడియోలో సౌండ్ ప్రూఫింగ్ పనులను తక్షణమే చేపట్టాలని, అందుకోసం అవసరమైన కన్సల్టెంట్ నిపుణుడి సేవలను వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అంతకుముందు మంత్రి జూపల్లి ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కళాసారథి కార్యాలయాలను సందర్శించారు. ఈ సమీక్షలో ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నరసింహ రెడ్డి, సాంస్కృతిక కళాసారథి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ పాల్గొన్నారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్



- 14న ఓట్ల లెక్కింపు - ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రకటించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ.సుధర్శన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 21 నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ. ఈ నెల 22న నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 24 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. వచ్చే నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. అన్ని ఏర్పాట్లు చేశాం : ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించనున్నామని, అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరిగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చిందని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది. కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వెంటనే పోస్టర్లు, బ్యానర్లను తొలగిస్తామని, కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. కొత్తగా ఓట్ల నమోదుకు ఇంకా 10 రోజుల సమయం ఉందని వివరించారు. కాంగ్రెస్ పట్టుదల : జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు షెడ్యూల్ వెలువడటంతో హైదరాబాద్ రాజకీయం వేడెక్కింది. జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో గెలుపొందేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్లు శక్తియుక్తులన్నీ కూడగట్టుకుంటున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ నేతలు జూబ్లీహిల్స్లో గెలిస్తే మంత్రివర్గంలో స్థానం ఖాయమంటూ ప్రచారం చేస్తున్నారు. దీంతో సీనియర్ నేతలు, ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సిట్టింగ్ సీటును కాపాడుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ : ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితికి జూబ్లీహిల్స్ ఎన్నిక ప్రతిష్టాత్మకం కానుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లో ఫలితాలు ప్రతికూలంగా వచ్చినప్పటికీ, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మాత్రం అనుకూల ఫలితాలు వచ్చాయి. దీంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికను బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ సీటును కాపాడుకోవాలనే లక్ష్యంతో పని చేస్తోంది. ఇప్పటికే దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను పార్టీ అధినేత కేసీఆర్ అభ్యర్థిగా ప్రకటించారు. హైదరాబాద్లో బీఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని అంటున్నారు. ఇది మంచి అవకాశంగా భావిస్తున్న బీజేపీ : బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను తేలికగా తీసుకోవడం లేదు. ఉపఎన్నికలో సత్తా చాటాలని బీజేపీ భావిస్తోంది. పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఎల్లుండి ప్రకటించే అవకాశం ఉంది. హైదరాబాద్ నగర ప్రాంతాల్లో తమ బలాన్ని ప్రదర్శించేందుకు ఇది మంచి అవకాశంగా భావిస్తూ, పార్టీ నేతలు వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపికపై దృష్టి సారిస్తున్నారు. ముస్లిం ఓట్లు, మధ్యతరగతి వర్గాల మద్దతు వంటి అంశాలపై దృష్టి సారిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

# రెవెన్యూ భూ కేటాయింపుల లెక్కలు తేల్చండి

- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు భూసేకరణ వేగవంతం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత 30-40 సంవత్సరాల నుంచి రెవెన్యూ శాఖ తరపున వివిధ అవసరాల కొసం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుతం వాటి పరిస్థితి తదితర అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్ట కోసం రెవెన్యూ విభాగం వేలాది ఎకరాల భూములను పలు విభాగాలకు ముఖ్యంగా ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖలకు కేటాయించిందని అయితే రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులో మార్పులు చేర్పులు జరగడం తో పాటు కొన్ని రద్దుకూడా అయ్యాయని ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని లెక్కలు తేల్చాలని అధికారులకు సూచించారు. గడచిన 30 సంవత్సరాలలో అటవీ శాఖకు రెవెన్యూ శాఖ కేటాయించిన భూమి ఎంత, అదేవిధంగా అటవీ శాఖ రెవెన్యూ శాఖకు కేటాయించిన భూమి ఎంత అనే వివరాలను రెండు శాఖలు సమన్వయంతో ఒక నివేదికను తయారుచేయాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్కు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయించేందుకు ప్రతిపాదించారని ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అలాగే కేశవపురం త్రాగునీటి పథకం కోసం రెవెన్యూ శాఖ గతంలో అటవీశాఖకు 1030 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే ఈ ప్రాజెక్ట్ రద్దయినందున సదరు భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు బదలాయింపునకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రిగారు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి , అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పీసీ సిఎఫ్ , మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీమ్ కోర్టులో రేవంత్ సర్కార్‌కు ఊరట

- బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సర్వోన్నత న్యాయ స్థానం
- హైకోర్టులో పెండింగ్ లో ఉన్నందున విచారణకు స్వీకరించ లేమని స్పష్టీకరణ
- హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చినట్లు పిటిషనర్ల వెల్లడి
- స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని సుప్రీం సూటి ప్రశ్న

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టి వేసింది. హైకోర్టులో పెండింగ్ లో ఉన్నందున విచారణకు స్వీకరించ లేమని పేర్కొంది. మరోవైపు, హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చినట్లు పిటిషనర్ తెలిపారు. స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం పిటిషన్ ను కొట్టేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోపై సోమవారం సుప్రీంకోర్టులో, 8న హైకోర్టులో విచారణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. స్థానిక సంస్థల ఎన్నికల తొలి దశ నోటిఫికేషన్ను ఈ నెల 9న జారీ చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు జారీ చేసిన జీవోపై సుప్రీంకోర్టులో జరగనున్న విచారణపై ఉత్కంఠ నెలకొంది. ఈ జీవో చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటు అధికారులను, అటు పార్టీ నేతలను ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలు అయిన పిటిషన్ను సుప్రీంకోర్టు స్వీకరించలేదు. హైకోర్టులో ఇదే అంశంపై 2 పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ దవే, ఏడీఎన్ రావు అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్ను జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసింది.

**సుప్రీం తీర్పుపై సంతోషిస్తున్నాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవోపై కొందరు సుప్రీంకోర్టులో కేసు వేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన కేసును కోర్టు డిస్మిస్ చేసినందుకు సంతోషిస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజలు కోరుతున్నారని, ప్రతిపక్ష నేతలు ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసేం దుకు ప్రయ త్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సర్వే నివేదికను అసెంబ్లీ ముందుం చామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని, శాసనసభలో ఉన్న అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ..."బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవోపై కొందరు సుప్రీంకోర్టులో కేసు వేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన కేసును కోర్టు డిస్మిస్ చేసినందుకు సంతోషిస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం. ప్రతిపక్ష నేతలు ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజలు కోరుతున్నారు." అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.



**తెలంగాణ ప్రభుత్వం**
కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం,
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

నెం. E1/DB/MCK/8201/235/2025-26, తేదీ: 04-10-2025
కరీంనగర్ నందు 7 డెవలప్‌మెంట్ మరియు 1 మెయింటెనెన్స్ మునిసిపల్ పనులు. MGF మరియు 15వ FC గ్రాంట్స్‌కు అంచనా వ్యయం రూ. 225.05 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06-10-2025 మ॥ 4.00 గం॥లకు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 15-10-2025 మ॥ 4.00 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును ఈ-మెయిల్ ఐడి id: knrcmnr@rediffmail.com
సం/- కమీషనర్, కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్
DIPR.RO.No.8840-PP/CL/Advt/1/2025-26 , Dt: 06-10-2025

AU SMALL FINANCE BANK

**బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన**

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్) యొక్క సాధారణ ప్రజలకు మరియు కస్టమర్లకు తెలియజేయడానికి, ఈ క్రింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుంది. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహించబడుతున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. పాత, కొత్త చిరునామాతో పాటు, మార్పు అమలులోకి వచ్చే తేదీ వివరాలను అనుబంధం-A గా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని/కొత్త ప్రదేశాన్ని సందర్శించాలని కోరడమైనది.
మరిన్ని సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా కింది బ్రాంచ్ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ ఈ నోటీసుతో జతచేయబడిన అనుబంధం-A లో అందించబడింది. **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్).**

**"Annexure-A"**

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు అమలులోకి వచ్చే తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించు నెంబర్ |
|---|---|---|---|---|---|---|
| 1. | సిద్దిపేట 4295 | తెలంగాణ | 08/11/2025 | పి.నెం. 40. S నెం. 972/A, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, వార్డు నెం.9, మైత్రివనం, సిద్దిపేట - 502103 | 1వ అంతస్తు, డోర్ నెం. 18-19-24/82, సర్వే నెం. 1340, హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిద్దిపేట అర్బన్, గ్రామం సిద్దిపేట - 502103 | 8247346194 |

# సంపాదకీయం

## ఫార్మా ... తస్మాత్!

భారతదేశం 'ప్రపంచ ఫార్మసీ'గా అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు పొందినప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా, ముఖ్యంగా 2022 తర్వాత, భారతీయ కంపెనీలు తయారు చేసిన కల్తీ దగ్గు సిరప్లు మరియు ఇతర ఔషధాల వల్ల సంభవించిన వరుస విషాదాలు దేశ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీశాయి. 2022 అక్టోబరులో పశ్చిమ ఆఫ్రికా దేశం గాంబియాలో హర్యానాకు చెందిన మైడెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సిరప్లలో విషపూరితమైన డైథిలిన్ గ్లైకాల్ మరియు ఇథిలిన్ గ్లైకాల్ కల్తీ కారణంగా 66 మందికి పైగా చిన్నారులు మరణించారు. ఆ వెంటనే, 2022 డిసెంబరులో ఉజ్బెకిస్థాన్లో ఉత్తరప్రదేశ్కు చెందిన మారియన్ బయోటెక్ కంపెనీ సిరప్ల వల్ల 18 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడం, ఈ సమస్య యొక్క తీవ్రతను తెలియజేసింది. ఈ అంతర్జాతీయ ఘోరాల తరువాత, 2025లో వచ్చిన నివేదికల ప్రకారం, స్వదేశంలో కూడా మధ్యప్రదేశ్లో 9 మంది, రాజస్థాన్లో ఇద్దరు చిన్నారులు కల్తీ దగ్గు మందుల కారణంగా మరణించడం, ఈ సంక్షోభం దేశీయంగా కూడా విస్తరించిందని నిరూపించింది. అంతేకాక, 2023 నుండి 2025 మధ్యకాలంలో నిర్వహించిన నాణ్యతా పరీక్షలలో వందకు పైగా భారతీయ ఔషధ కంపెనీల యాంటీబయాటిక్స్ మరియు ఇతర సాధారణ ఔషధ నమూనాలు నాణ్యత ప్రమాణాలను అందుకోలేకపోయాయని వెల్లడైంది. ఈ నిరంతర వైఫల్యాల పరంపర భారతీయ ఔషధాలపై విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసింది.ఈ ఘోరమైన కల్తీ మరణాలకు ప్రధాన కారణాలు కేవలం కంపెనీల దురాశ మాత్రమే కాదు, చవకైన ముడి పదార్థాలపై అతిగా ఆధారపడటం మరియు నాణ్యతా నియంత్రణ పర్యవేక్షణలో పటిష్టత లేకపోవడం వంటి వ్యవస్థాగత లోపాలు కూడా కారణమయ్యాయి. భారతీయ ఔషధ పరిశ్రమ అతి తక్కువ ధరలకు ఔషధాలను ఉత్పత్తి చేయాలనే ఒత్తిడిలో ఉండటం వల్ల, కొన్ని కంపెనీలు తయారీ వ్యయాన్ని అతిగా తగ్గించుకోవడానికి ప్రామాణికమైన, ఖరీదైన ముడి పదార్థాలకు బదులుగా, కేవలం సగం ధరకే లభించే, అత్యంత విషపూరితమైన డైథిలిన్ గ్లైకాల్ మరియు ఇథిలిన్ గ్లైకాల్ వంటి పారిశ్రామిక రసాయనాలను తమ ఉత్పత్తులలో ఉపయోగిస్తున్నాయి. ఈ ప్రమాదకరమైన ధరల పోరు మానవ ప్రాణాలకు విలువ లేకుండా చేసింది. అంతేకాకుండా, తయారీ దశలో ఉండాల్సిన కఠినమైన నాణ్యతా నియంత్రణ వ్యవస్థ విఫలమవడం వల్ల, కంపెనీలు ముడి పదార్థాలలో విష పదార్థాలు లేవని నిర్ధారించుకోవడానికి తప్పనిసరిగా చేయాల్సిన పరీక్షలను కూడా సరిగ్గా నిర్వహించడం లేదు. రాష్ట్ర స్థాయి ఔషధ నియంత్రణ సంస్థల పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, తయారీ కేంద్రాలపై తరచుగా తనిఖీలు నిర్వహించకపోవడం, కల్తీ నిరూపించబడిన కంపెనీలపై కఠినమైన శిక్షలు విధించకపోవడం వంటి నియంత్రణ లోపాలు ఈ విషాదాలకు ఆజ్యం పోశాయి. ఈ వరుస కల్తీ మరణాలు మరియు నాణ్యత లోపాల కారణంగా అంతర్జాతీయంగా భారతదేశ ఫార్మా పరిశ్రమ ప్రతిష్ట దారుణంగా దెబ్బతింది. 'ప్రపంచ ఫార్మసీ' అనే గౌరవం కాస్తా, 'నాణ్యత లేని మందుల ఉత్పత్తి కేంద్రం' అనే అపవాదుగా మారుతోంది. ఫలితంగా, తక్కువ ధరల కోసం భారత్పై ఆధారపడే ఆఫ్రికా మరియు ఆసియాలోని అనేక దేశాలు, తమ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, భారతీయ ఔషధాలపై విశ్వాసం కోల్పోయి, వాటికంటే ఎక్కువ ధర ఉన్నప్పటికీ, ఇతర దేశాల నుంచి ఔషధాలను కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నాయి. ఇది భారతీయ ఎగుమతులపై భారీ ప్రతికూల ప్రభావాన్ని చూపి, దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తుంది. ఈ సంక్షోభం నుండి బయటపడటానికి, ప్రభుత్వం పరిశోధన మరియు అభివృద్ధికి భారీగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి, ప్రతి ఔషధ బ్యాచ్కు కఠినమైన నాణ్యతా పరీక్షలను తప్పనిసరి చేయాలి. నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించిన కంపెనీల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఈ కఠినమైన చర్యలను పారదర్శకంగా అమలు చేయడం ద్వారా మాత్రమే, భారతదేశం అంతర్జాతీయ సమాజంలో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోగలుగుతుంది. లేదంటే, మన దేశం 'ప్రపంచ ఫార్మసీ'గా ఉన్న స్థానాన్ని కోల్పోక తప్పదు. చవకైన ముడి పదార్థాలపై ఆధారపడటాన్ని పూర్తిగా నిర్మూలించాలి. దీనికి, ప్రభుత్వం ముడి పదార్థాల పరీక్ష తప్పనిసరి చేయాలి ఔషధం తయారీకి ఉపయోగించే ప్రతి ముడి పదార్థ బ్యాచ్ను తయారీ కేంద్రంలోనే కాకుండా, ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో (థర్డ్ పార్టీ ల్యాబ్స్) కూడా కచ్చితంగా పరీక్షించాలి. ముఖ్యంగా, ద్రావకాలుగా ఉపయోగించే ప్రొపైలిన్ గ్లైకాల్, గ్లిజరిన్ వంటి వాటిలో డైథిలిన్ గ్లైకాల్ మరియు ఇథిలిన్ గ్లైకాల్ కల్తీ లేదని ధ్రువీకరణ పత్రం ఉంటేనే ఉత్పత్తికి అనుమతించాలి. ఔషధాల తయారీకి సంబంధించిన ముడి పదార్థాల కొనుగోలుపై అధికారిక ఆడిట్ (తనిఖీ) నిర్వహించాలి. ఏ ముడి పదార్థాన్ని ఎవరి వద్ద నుంచి, ఏ ధరకు కొనుగోలు చేశారు అనే వివరాలను ప్రభుత్వానికి పారదర్శకంగా సమర్పించేలా నిబంధనలు తీసుకురావాలి. దీని ద్వారా తక్కువ ధరకు దొరుకుతున్న కల్తీ సరుకును వినియోగిస్తున్న కంపెనీలను సులభంగా గుర్తించవచ్చు.నాణ్యమైన, సురక్షితమైన ఔషధాల తయారీ కోసం 'పరిశోధన మరియు అభివృద్ధి' (ఆర్ అండ్ డి)కి భారీగా నిధులు, పన్ను మినహాయింపులు మరియు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా కంపెనీలు చవకబారు పద్ధతులకు బదులు, సాంకేతికత మరియు వినూత్నత (ఇన్నోవేషన్) వైపు మొగ్గు చూపాలి.

నాణ్యతా నియంత్రణలో వైఫల్యం లేకుండా చూసేందుకు ఔషధ నియంత్రణ సంస్థలను సమూలంగా సంస్కరించాలి.ఎగుమతి అయ్యే ఔషధాల నాణ్యత పర్యవేక్షణ బాధ్యతను పూర్తిగా రాష్ట్రాల నుంచి తీసుకుని, కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ పరిధిలోకి తీసుకురావాలి. ఇది దేశమంతటా ఒకే విధమైన నాణ్యతా ప్రమాణాలను (యూనిఫామ్ క్వాలిటీ స్టాండర్డ్స్) అమలు చేయడానికి సహాయపడుతుంది.ఔషధ నియంత్రణ సంస్థలలో తనిఖీలకు, నాణ్యతా పరీక్షలకు అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణుల బృందాలను మాత్రమే నియమించాలి. ముఖ్యంగా, తయారీ కేంద్రాలపై క్రమంగా, అకస్మాత్తుగా తనిఖీలు (సర్ప్రైజ్ ఆడిట్స్) నిర్వహించడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి. కల్తీకి పాల్పడినట్లు నిరూపించబడిన కంపెనీలపై కఠినమైన శిక్షలు విధించడానికి చట్టాలను సవరించాలి. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, కంపెనీల తయారీ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు, కంపెనీ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఈ చర్యలను పారదర్శకంగా బహిరంగపరచడం ద్వారా ఇతరులకు భయం కలిగించాలి.

భారతదేశం ఈ సంక్షోభాన్ని కేవలం అంతర్గత సమస్యగా చూడకుండా, అంతర్జాతీయంగా విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవడానికి నిశ్చయాత్మకమైన చర్యలను ప్రకటించాలి.భారతదేశం ఈ సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఇతర అంతర్జాతీయ నియంత్రణ సంస్థలతో పారదర్శకంగా వ్యవహరించాలి. కల్తీపై జరిగిన దర్యాప్తు వివరాలు, తీసుకున్న చర్యలు మరియు నిందితులపై విధించిన శిక్షలను వెంటనే ప్రపంచానికి తెలియజేయాలి. ప్రమాదకరమైన ఉత్పత్తులను తక్షణమే మార్కెట్ నుండి ఉపసంహరించి (రీకాల్ చేసి), వాటిని వినియోగించిన దేశాలకు ఆర్థిక సహాయంతో పాటు, సురక్షితమైన మందులను ఉచితంగా సరఫరా చేయడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా బాధ్యతాయుతమైన వైఖరిని ప్రదర్శించాలి.

భారతదేశం తన వ్యాపార నమూనాను 'తక్కువ ధర' నుండి 'ఉత్తమ నాణ్యత మరియు భద్రత' వైపు మార్చుకోవాలి. ఔషధాల భద్రత (డ్రగ్ సేఫ్టీ) విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ఈ విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని ప్రపంచానికి గట్టిగా తెలియజేయాలి. ఖర్చు పెరిగినా, నాణ్యత విషయంలో వెనకడుగు వేయకుండా, ముడి పదార్థాల మూలాలు మరియు నాణ్యతా పరీక్షల వివరాలను ఔషధ ప్యాకేజీలపై ముద్రించే విధానం తీసుకురావాలి. ఈ విధంగా, భారతీయ ఫార్మా పరిశ్రమ తన నిజమైన శక్తిని, నైతికతను నిరూపించుకుంటేనే, ప్రపంచ దేశాలు మళ్లీ భారతీయ ఔషధాలను విశ్వసించి, వాటికంటే ఖరీదైనవైనా సరే ఇతర దేశాల ఉత్పత్తులను కొనుగోలు చేసే ధోరణి మారుతుంది. ఈ కఠినమైన సంస్కరణలు భారతదేశ 'ప్రపంచ ఫార్మసీ' హోదాకు కొత్త అర్థాన్ని, కొత్త భద్రతను ఇస్తాయి

జాన్సన్ %డ% జాన్సన్ (అమెరికా),ఎలీ లిల్లీ (అమెరికా),నోవో నోర్డిస్క్ (డెన్మార్క్),మెర్క్ %డ% కో. (అమెరికా),బేయర్ (జర్మనీ,ప్రిజర్ (అమెరికా),రోష్ (స్విట్జర్లాండ్),నోవార్టిస్ (స్విట్జర్లాండ్),ఆస్ట్రాజెనెకా (యూకే/స్వీడన్),శాలోనోన్ (ఫ్రాన్స్) ఈ కంపెనీలు టాప్ ఫార్మా కంపెనీలుగా ఉన్నాయి. ఇదే ధోరణిలో భారత్ కొనసాగితే ధరతో సంబంధం లేకుండా ప్రపంచం వీటి వైపు మగ్గు చూపుతుందికల్తీ ఔషధాల వల్ల సంభవించిన మరణాలు భారతీయ ఫార్మా రంగానికి చెరగని మచ్చను మిగిల్చాయి. అయితే, ఈ విషాదాలను ఒక ముఖ్యమైన పాఠంగా స్వీకరించి, వ్యవస్థాగత లోపాలను ధైర్యంగా అంగీకరించి, వాటిని సరిదిద్దుకోవడానికి దృఢ సంకల్పం చూపించాలి. భవిష్యత్తులో, భారతదేశం ప్రపంచానికి కేవలం 'తక్కువ ధర'లలికు ఔషధాలను అందించే దేశంగా కాకుండా, 'ఉత్తమ నాణ్యత' మరియు 'అత్యధిక విశ్వసనీయతకు చిరునామాగా మారాలి. అప్పుడే, భారతదేశం ప్రపంచ ఆరోగ్య రంగంలో తన నాయకత్వ పాత్రను నిరూపించుకోగలుగుతుంది మరియు ప్రపంచంలోని ప్రజలకు సురక్షితమైన జీవితాన్ని అందించే బాధ్యతాయుతమైన శక్తిగా నిలబడుతుంది.

# అండమాన్ ..మరో హాంకాంగా?

- సముద్ర వాణిజ్య మార్గాలపై వ్యూహాత్మక పట్టు పాధిస్తున్న భారత్ ● ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక స్థానాన్ని శాశ్వతంగా బలోపేతం ● అంతర్జాతీయ సరుకు రవాణా కు అపారమైన అవకాశాలు ● కంపెనీలు పెట్టుబడులకు ఒప్పందాలకు ఎనలేని భద్రత
- గ్రేట్ నికోబార్ లో అంతర్జాతీయ పోర్ట్, విమానాశ్రయం - పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి అవశ్యం

తేజస్విని
హైదరాబాద్

సుదీర్ఘ తీరప్రాంతం మరియు కీలక సముద్ర వాణిజ్య మార్గాలపై భారతదేశం వ్యూహాత్మక పట్టు సాధించడంలో భాగంగా, అండమాన్ – నికోబార్ దీవులు ఇప్పుడు దేశ దృష్టిని ఆకర్షించాయి. ఈ ద్వీప సమూహంలోనే అతి ముఖ్యమైనదైన గ్రేట్ నికోబార్ దీవిని ఆధునిక ఆర్థిక శక్తి కేంద్రంగా, అంటే 'భారతదేశం యొక్క హాంగ్కాంగ్'గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రణాళికకు 'గ్రేట్ నికోబార్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్' అని నామకరణం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రపంచ స్థాయి ట్రాన్సిప్మెంట్ పోర్ట్, అత్యాధునిక విమానాశ్రయం, నిరంతర విద్యుత్ కోసం పవర్ ప్లాంట్, లక్షల మంది నివాసం ఉండే టౌన్షిప్, పారిశ్రామిక పార్క్ మరియు విలాసవంతమైన పర్యాటక కేంద్రాలు వంటి కీలక మౌలిక సదుపాయాలను భారీ ఎత్తున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ అభివృద్ధి కేవలం ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊపునివ్వడమే కాకుండా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారతదేశ వ్యూహాత్మక స్థానాన్ని శాశ్వతంగా బలోపేతం చేస్తుందని ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది. ఈ భారీ ప్రణాళిక ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ, పర్యావరణపరమైన చర్చకు కేంద్ర బిందువుగా మారింది.

ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన ఆర్థిక కేంద్రాలలో ఒకటైన హాంకాంగ్తో ఈ దీవిని పోల్చడానికి ప్రధాన కారణం దాని వ్యూహాత్మక స్థానం. హాంకాంగ్, గతంలో బ్రిటీష్ పాలనలో ఉన్నప్పుడు, ప్రపంచంలోని కీలక సముద్ర వాణిజ్య మార్గాలకు కేంద్రంగా ఉండేది. ఈ కారణం చేతనే అది అద్భుతమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది. అదేవిధంగా, గ్రేట్ నికోబార్ దీవి కూడా మలక్కా జలసంధికి చాలా దగ్గరగా ఉండటం వల్ల, అంతర్జాతీయ సరుకు రవాణా (ట్రాన్సిప్మెంట్) కు అపారమైన అవకాశాన్ని కలిగి ఉంది. అంటే, భౌగోళిక వ్యూహం పరంగా ఈ రెండు ప్రాంతాలకు పోలిక ఉంది. హాంకాంగ్లో ఉన్నట్లుగానే, గ్రేట్ నికోబార్లో కూడా అంతర్జాతీయ పోర్ట్, విమానాశ్రయం మరియు పారిశ్రామిక కేంద్రాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆ స్థాయిలో ఆర్థిక కార్యకలాపాలను పెంచాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది.

హాంకాంగ్ను ప్రపంచ దేశాలు ప్రశంసించడానికి ప్రధాన కారణం, దాని స్వేచ్ఛాయుతమైన ఆర్థిక వ్యవస్థ మరియు పటిష్టమైన చట్టపరమైన వ్యవస్థ. దశాబ్దాలుగా, హాంకాంగ్ తక్కువ పన్నులు, తక్కువ ప్రభుత్వ జోక్యం, సులభమైన వాణిజ్య నిబంధనలు మరియు విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలమైన స్వేచ్ఛా వాణిజ్య విధానాలను అనుసరించింది. దీనివల్ల ప్రపంచంలోనే అత్యధికంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది. హాంకాంగ్ యొక్క న్యాయ వ్యవస్థ కూడా స్వతంత్రంగా ఉండటం వల్ల, అంతర్జాతీయ కంపెనీలు తమ పెట్టుబడులు మరియు ఒప్పందాల భద్రత విషయంలో నమ్మకంతో ఉండేవి. అందుకే, ఇది ఆసియాలో బ్యాంకింగ్, ఫైనాన్స్, మరియు లాజిస్టిక్స్ రంగాలకు అగ్ర కేంద్రంగా మారింది. హాంకాంగ్ కేవలం ఒక పోర్ట్ మాత్రమే కాదు, అంతర్జాతీయ ఆర్థిక నియమాలకు మరియు పారదర్శకతకు ప్రతీకగా నిలిచింది, ఈ లక్షణాల వల్లే అది అపారమైన ప్రశంసలను అందుకుంది.

గ్రేట్ నికోబార్ దీవిలో హాంగ్కాంగ్ స్థాయి అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. హాంకాంగ్కు ఉన్నట్లుగానే, ఈ దీవికి సముద్ర రవాణా మార్గాల్లో కేంద్ర బిందువుగా ఉండే అద్భుతమైన భౌగోళిక స్థానం ఉంది. భారతదేశం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, అంతర్జాతీయ ట్రాన్సిప్మెంట్ పోర్టును అభివృద్ధి చేస్తే, మన దేశంలోకి వచ్చే లేదా బయటికి వెళ్లే సరుకులు మళ్లీ విదేశీ పోర్టుల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. ఇది సమయం మరియు ఖర్చును తగ్గిస్తుంది. ఈ పోర్టుతో పాటు, పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, సురక్షితమైన విమానాశ్రయ నిర్మాణం, మరియు నివాస ప్రాంతాల ఏర్పాటు ద్వారా రాబోయే కాలంలో ఈ దీవి కొత్త ఆర్థిక ధ్రువంగా మారగలదు.

ఈ బృహత్తర ప్రాజెక్టును చేపట్టడం వెనుక గల ప్రధాన లక్ష్యాలు బహుముఖంగా ఉన్నాయి. మొదటిది మరియు అత్యంత ముఖ్యమైనది వ్యూహాత్మక స్థానం యొక్క ప్రయోజనాన్ని పొందడం. గ్రేట్ నికోబార్ దీవి ప్రపంచంలో అత్యంత కీలకమైన సముద్ర రవాణా మార్గాలలో ఒకటైన మలక్కా స్ట్రెయిట్ (మలక్కా జలసంధి) కు కేవలం 900 కిలోమీటర్ల సమీపంలో ఉంది. ఈ సామీప్యత కారణంగా, ఈ ప్రాంతం భారతదేశానికి సముద్ర రవాణా మార్గాలలో ఒక కీలక కేంద్రంగా మారే అపారమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ యొక్క పాత్ర పెరుగుతుంది. అంతర్జాతీయ ట్రాన్సిప్మెంట్ పోర్ట్ ఏర్పాటుతో, భారతదేశం తన సముద్ర రక్షణ మరియు పర్యవేక్షణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుకోవడంతో పాటు, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో తన భౌగోళిక–రాజకీయ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. రెండవది, ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా, సుమారు 650,000 మందికి నివాస సదుపాయాలు కల్పించడం, పారిశ్రామిక పార్కుల స్థాపన, మరియు అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వాలని యోచిస్తున్నారు. ఈ పెట్టుబడులు లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించి, ఈ దీవిని ఒక శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మారుస్తాయి. మూడవది, ఈ ప్రణాళిక పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని చూస్తోంది. పర్యాటక కేంద్రాలు, విలాసవంతమైన క్రూయిజ్ షిప్ టెర్మినల్స్, మరియు అత్యాధునిక లగ్జరీ రిసార్టను ఏర్పాటు చేయడం ద్వారా అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి, ద్వీపాల ఆదాయ వనరులను పెంచాలని భావిస్తున్నారు. ఈ చర్యలన్నీ అండమాన్ మరియు నికోబార్ దీవుల ఆర్థిక రూపాన్ని మార్చివేస్తాయి.

ఈ ప్రాజెక్ట్ ద్వారా దీవిని అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా, సముద్ర రవాణా హబ్గా, ఆర్థిక, వ్యూహాత్మక కేంద్రంగా మార్చాలని లక్ష్యంగా పెట్టారు. ప్రాజెక్టో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్సిప్మెంట్ పోర్ట్, విమానాశ్రయం, పవర్ ప్లాంట్, పారిశ్రామిక పార్క్, నివాస ప్రాంతాలు, పర్యాటక కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రణాళిక ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దీవిలో 6.5 లక్షల మందికి నివాసం, పారిశ్రామిక పార్కులు, పర్యాటక కేంద్రాలు, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడతాయి. పర్యాటక రంగంలో రిసార్టులు, క్రూజ్ షిప్ టెర్మినల్స్, లగ్జరీ హోటళ్లు వంటి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వృద్ధి, ఉద్యోగావకాశాలు, అంతర్జాతీయ పర్యాటక ఆకర్షణలను పెంచవచ్చు. భారతదేశం లో లోతైన ఓడరేవులు (డీప్ వాటర్ పోర్ట్స్) మరియు తగినన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు లేకపోవడం అనేది దేశ వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. దీనివల్ల పొరుగు దేశాలు మరియు ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అపారమైన ప్రయోజనం పొందుతున్నాయి. భారతదేశం సుమారు 7,500 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతాన్ని కలిగి ఉన్నప్పటికీ, అత్యంత లోతుగా ఉండే మరియు భారీ నౌకలను (పెద్ద కంటైనర్ నౌకలు) నిర్వహించగలిగే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఓడరేవులు తగినంతగా లేవు. దీని ప్రభావం కారణంగా, భారతదేశంలో తయారైన లేదా మన దేశానికి రావాల్సిన వస్తువులను తీసుకువచ్చే పెద్ద నౌకలు నేరుగా మన ఓడరేవులకు రాలేకపోతున్నాయి. లోతు తక్కువగా ఉండటం వల్ల, ఈ నౌకలు ముందుగా శ్రీలంకలోని కొలంబో, సింగపూర్ లేదా మలేషియాలోని పోర్ట్ క్లాంగ్ వంటి పొరుగు దేశాల పోర్టులకు వెళ్లాల్సి వస్తోంది. అక్కడ, ఆ సరుకులను చిన్న నౌకల్లోకి మార్చి (ట్రాన్సిప్మెంట్ చేసి) తిరిగి భారతీయ పోర్టులకు పంపడం జరుగుతుంది. ఈ ప్రక్రియ వల్ల మన వాణిజ్యానికి అదనపు వ్యయం, ఎక్కువ సమయం మరియు జాప్యం పెరుగుతున్నాయి.భారతదేశం తన 95% వాణిజ్యాన్ని సముద్ర మార్గం ద్వారానే నిర్వహిస్తున్నప్పటికీ, ఈ జాప్యం మరియు అదనపు ఖర్చుల కారణంగా మన ఎగుమతిదారులు అంతర్జాతీయ మార్కెట్లో చైనీస్ లేదా ఇతర ఆసియా దేశాల ఎగుమతిదారులతో పోటీ పడలేకపోతున్నారు. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, భారతదేశం నుంచి జరిగే దాదాపు 60% సరుకు రవాణా పై పొరుగు దేశాల పోర్టులు ఆధారపడుతున్నాయి. దీనివల్ల ఆయా దేశాలకు భారీగా ఆదాయం సమకూరుతోంది, అదే సమయంలో భారతదేశం ఆ ఆదాయాన్ని కోల్పోవడంతో పాటు, వాటిపై వాణిజ్య పరంగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ లోతైన ఓడరేవుల కొరతతో పాటు, రవాణా మరియు లాజిస్టిక్స్లో కీలకమైన అంతర్జాతీయ విమానాశ్రయాలు కూడా దేశంలో తగినన్ని లేకపోవడం మన వృద్ధిని అడ్డుకుంటుంది. అంతర్జాతీయ వాణిజ్యంలోని విలువైన, త్వరగా పాడైపోయే వస్తువుల (ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటివి) రవాణాకు విమాన సేవలు కీలకం. ప్రస్తుతం ఉన్న చాలా విమానాశ్రయాలు భారీ ఎయిర్ కార్గోను నిర్వహించడంలో లేదా విమానయాన సంస్థల ప్రధాన కేంద్రాలుగా (ఎయిర్లైన్ హబ్లుగా) మారడంలో పరిమిత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అంతేకాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాలు లేకపోవడం వల్ల అంతర్జాతీయ పర్యాటకులు మరియు విదేశీ పెట్టుబడిదారులు నేరుగా కీలక ప్రాంతాలకు చేరుకోవడం కష్టమవుతుంది. ఇది పర్యాటక రంగాన్ని మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

ఈ పరిస్థితుల్లో, గ్రేట్ నికోబార్ దీవిని హాంగ్కాంగ్ తరహాలో అభివృద్ధి చేయాలనే ప్రణాళిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలదు. గ్రేట్ నికోబార్ దీవి మలక్కా జలసంధికి సమీపంలో ఉండటం వల్ల, అక్కడ లోతైన ట్రాన్సిప్మెంట్ పోర్టును ఏర్పాటు చేస్తే, మన సరుకు రవాణా కోసం శ్రీలంక, సింగపూర్ పోర్టుల మీద ఆధారపడాల్సిన అవసరం పూర్తిగా తగ్గుతుంది. ఈ డీప్ పోర్ట్ ద్వారా, పెద్ద కంటైనర్ నౌకలు నేరుగా భారతదేశ పోర్టుకే వచ్చి సరుకును దిగుమతి లేదా ఎగుమతి చేయగలుగుతాయి. దీనివల్ల సమయం ఆదా అవుతుంది, ఖర్చు తగ్గుతుంది, మరియు మన ఎగుమతిదారులు ప్రపంచ మార్కెట్లో మెరుగైన పోటీ ఇవ్వగలుగుతారు. ఒక విధంగా చెప్పాలంటే, లోతైన ఓడరేవులు మరియు అంతర్జాతీయ విమానాశ్రయాల లోపం వల్ల భారతదేశం కోల్పోతున్న ఆర్థిక ప్రయోజనాలు మరియు వ్యూహాత్మక సామర్థ్యాన్ని తిరిగి పొందడానికి అండమాన్ అభివృద్ధి ప్రణాళిక ఒక ముందు చూపుతో కూడిన పరిష్కారంగా నిలబడుతుంది. ఇక్కడ ఒక అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం మరియు టౌన్షిప్పు అభివృద్ధి చేయడం ద్వారా, ఈ ప్రాంతం ఆర్థిక కార్యకలాపాలకు మరియు వ్యూహాత్మక రక్షణకు ఒక శక్తివంతమైన కేంద్రంగా మారుతుంది.

అయితే, ఇంతటి భారీ అభివృద్ధి ప్రణాళికకు దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాల నుంచి, పర్యావరణవేత్తల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ నేత సోనియా గాంధీ ఈ ప్రాజెక్టును "అసమర్థ విధానరచన" అని ఘాటుగా విమర్శించారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణం, స్థానికంగా నివసించే ప్రజల జీవన విధానం, మరియు వారి మానవ హక్కులపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, కమ్యూనిస్టు పార్టీ కూడా ఈ ప్రాజెక్ట్ను "ఆవశ్యకత లేని" మరియు "పర్యావరణ నాశనానికి దారితీసే" చర్యగా అభివర్ణించింది. భారీ అటవీ ప్రాంతాలను తొలగించడం ద్వారా పర్యావరణం,



స్థానిక ప్రజల ఆవాసాలు మరియు వారి సంస్కృతి దెబ్బతింటాయని, దీర్ఘకాలికంగా ఈ అభివృద్ధి ప్రణాళిక దీవులకే ప్రమాదకరమని ఆ పార్టీ అభిప్రాయపడింది. ఈ రాజకీయ వ్యతిరేకత ముఖ్యంగా ప్రాజెక్టు యొక్క పర్యావరణ మరియు సామాజిక వ్యయంపై కేంద్రీకృతమై ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల ఏర్పడే ప్రతికూల ప్రభావాలు మరియు వాటికి సంబంధించిన పరిష్కారాల గురించి కూడా లోతుగా చర్చ జరుగుతోంది. మొదటి మరియు ప్రధాన సమస్య పర్యావరణ నష్టం. ఈ బృహత్తర ప్రాజెక్టు అమలు కోసం సుమారు 1 మిలియన్ (పది లక్షలు) చెట్లను నరికివేయాల్సి ఉంటుందని అంచనా వేయబడింది. దీనివల్ల జీవవైవిధ్యం దెబ్బతినడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం మరియు పర్యావరణ అస్థిరత వంటి సమస్యలు ఏర్పడతాయి. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు ప్రాంతం భూకంపాలకు సులభంగా గురయ్యే ప్రాంతం కావడం వల్ల, భారీ మౌలిక సదుపాయాల నిర్మాణం భవిష్యత్తులో మరింత ప్రమాదకరం కావచ్చు. రెండవది, స్థానిక ప్రజలపై ప్రభావం. గ్రేట్ నికోబార్ దీవిలో షాంపెన్ తెగ మరియు నికోబరీస్ తెగలు వంటి సున్నితమైన స్థానిక ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వారి నివాస ప్రాంతాలు, సంస్కృతి, జీవన విధానం మరియు భద్రతకు ప్రమాదం వాటిల్లుతుందని, ఇది వారి హక్కులకు భంగం కలిగిస్తుందని మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా, పర్యావరణ పరిరక్షణ కోసం నరికివేయబడే చెట్లకు బదులుగా, ఇతర ప్రాంతాల్లో భారీ స్థాయిలో మొక్కలు నాటడం మరియు జీవవైవిధ్యాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలి. స్థానిక ప్రజల భద్రత మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి వారి ఆవాస ప్రాంతాలను బఫర్ జోన్లుగా ప్రకటించి, వారి అనుమతి లేకుండా అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభావిత స్థానిక ప్రజల కోసం సముచితమైన పునరావాస ప్రణాళికలను రూపొందించడం, వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం కూడా తప్పనిసరి. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రాజెక్టును ప్రారంభించడానికి ముందు, పర్యావరణ అనుమతులు మరియు సామాజిక ప్రభావ అంచనా నివేదికలను పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉంచి, నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు పొందడం అత్యంత ఆవశ్యకం.

అండమాన్ మరియు నికోబార్ దీవులను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా మరియు పర్యాటక రంగాల్లో భారీ పురోగతిని సాధించడంలో సందేహం లేదు. ఈ ప్రాజెక్టు వల్ల దేశానికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయి. అయితే, ఈ అభివృద్ధి కేవలం ఆర్థిక లక్ష్యాలకు మాత్రమే పరిమితం కాకూడదు. ఇది తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణ, స్థానిక ప్రజల జీవన విధానం మరియు వారి సంస్కృతి పరిరక్షణతో కూడి ఉండాలి. అభివృద్ధి మరియు పర్యావరణ సమతుల్యత మధ్య సరైన సమన్వయాన్ని సాధించడం ద్వారా మాత్రమే ఈ ప్రాజెక్టు దీర్ఘకాలికంగా విజయవంతం అవుతుంది. అందుకే, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే క్రమంలో, అన్ని పర్యావరణ అనుమతులు పొందడం, స్థానిక ప్రజలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం, మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం అనేది అత్యంత కీలకమైన, మరియు తప్పనిసరి అయిన అంశాలు. లేకపోతే, ఈ అభివృద్ధి ఒక గొప్ప విజయం కాకుండా, పర్యావరణ విషాదంగా మారే ప్రమాదం ఉంది.

ఇప్పుడు భారతదేశం కేవలం మౌలిక సదుపాయాలను నిర్మించడంపైనే కాకుండా, పటిష్టమైన పాలనాపరమైన సంస్కరణలపై దృష్టి పెట్టాలి. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా మారడానికి, ఇక్కడ స్వేచ్ఛాయుత ఆర్థిక మండలిని (ఫ్రీ ఎకనామిక్ జోన్) ఏర్పాటు చేయాలి, దీనిలో తక్కువ పన్నులు, సరళమైన నియమాలు మరియు వేగవంతమైన అనుమతులు ఉండాలి. ముఖ్యంగా, హాంగ్కాంగ్ లాగా, ఇక్కడ కూడా అంతర్జాతీయ న్యాయ వ్యవస్థకు అనుకూలమైన, స్వతంత్ర మరియు పారదర్శక చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం చాలా అవసరం. పర్యావరణ నష్టం మరియు స్థానిక ప్రజల జీవన విధానానికి భంగం కలగకుండా చూసుకోవాలి. అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పూర్తి విశ్వాసాన్ని కల్పించడం ద్వారానే గ్రేట్ నికోబార్ దీవి భారతదేశానికి వ్యూహాత్మక మరియు ఆర్థిక విజయ కేతనంగా నిలబడగలుగుతుంది. లేదంటే, కేవలం మౌలిక సదుపాయాలు ఉన్నా, అంతర్జాతీయ వ్యాపారం ఇక్కడకు రావడానికి సందేహించవచ్చు.

అండమాన్ మరియు నికోబార్ దీవులను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా పురోగతి సాధించగలదనేది స్పష్టం. అయితే, ఈ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మరియు స్థానిక ప్రజల సంస్కృతి పరిరక్షణతో కూడి ఉండాలి. అభివృద్ధి మరియు పర్యావరణ సమతుల్యత మధ్య సరైన సమన్వయాన్ని సాధించడం ద్వారా మాత్రమే ఈ ప్రాజెక్టు దీర్ఘకాలికంగా విజయవంతం అవుతుంది. అందుకే, ప్రభుత్వం అన్ని పర్యావరణ అనుమతులను పొంది, స్థానిక ప్రజలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం అనేది అత్యంత కీలకమైన, మరియు తప్పనిసరి అయిన అంశాలు. ఈ అభివృద్ధి భవిష్యత్తు తరాలకు సురక్షితంగా ఉండేలా చూసుకోవడం దేశ బాధ్యత.

# సుప్రీంకోర్టు తిరస్కరణతో చిగురిస్తున్న 42 శాతం రిజర్వేషన్లు

గుజ్జ సత్యం
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు
9848018435

- రిజర్వేషన్ 50% పరిమితి రాజ్యాంగ సమానత్వానికి అడ్డంకి ● గతంలో 52 శాతం బీసీలు రిజర్వేషన్లు ఉన్నట్లు తేలినప్పటికీ 27% అమలు చేశారు ● పరిమితిని తొలగించడానికి రాజ్యాంగం అవసరం ● 9వ షెడ్యూల్ జ్యుడీషియల్ రివ్యూ నుంచి రక్షణ

అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్లపై వేసిన పిటిషన్ ను తిరస్కరించడంతో 42% రిజర్వేషన్లు అమలు అవుతాయని బీసీ కులాల చెందిన పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ష్టాత్మకంగా తీసుకొని బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు ప్రకటించి బిల్లు పాస్ చేశారు. దీనికి ప్రధాన ప్రతిపక్షాల సైతం మద్దతు ఇచ్చాయి దీంతో బిల్లు పాస్ అయింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను గవర్నర్ కు నివేదిక సైతం అంద జేసింది. పనిలో పనిగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులను తీసుకొని ఏకంగా ముఖ్యమంత్రి కేంద్రంలో ఉన్న మంత్రులను సైతం కలిశారు. అంతే కాక కేంద్రం తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్రానికి చెందిన బీసీ సంఘాల సహకారంతో ఒకరోజు ధర్నాకు పూనుకున్నారు. భారతదేశ రాజ్యాంగం సమానత్వం, సామాజిక న్యాయం అనే ఆశయాలపై నిర్మితమైంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వంటి మహానుభావులు ఈ ఆశయాలను రూపొందించారు, దీని ద్వారాశతాబ్దాలుగా అణగారిన వర్గాలు–షెడ్యూల్డ్కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు–విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు పొందేలా చేశారు. రిజర్వేషన్ విధానం ఇందుకు ముఖ్య సాధనం. అయితే, 1992లో సుప్రీంకోర్టు ఇంద్రా సాహ్నీ కేసులో విధించిన 50% పరిమితి ఇప్పుడు ఈ విధానానికి పెద్ద అడ్డంకిగా మారింది. ఈ పరి మితి సమానత్వానికి 'నియమం'గా పేర్కొనబడినప్పటికీ, వాస్తవంలో ఇది వెనుకబడిన వర్గాల ప్రాతినిధ్యాన్ని అడ్డుకుంటోంది. రిజర్వేషన్ విధానం భారత సమాజంలో లోతైన అసమానతలను పరిష్కరించడానికి ఉద్దేశించ బడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16లు వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రక్షణలు కల్పిస్తాయి. మండల్ కమిషన్ (1980) ఓబీసీలు దేశ జనాభాలో 52% ఉన్నారని అంచనా వేసి, వారికి 27% రిజర్వేషన్ సిఫార్సు చేసింది. అయితే, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా ఓబీసీలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం పొందలేదు. 50% పరిమితి ఇందుకు ముఖ్యకారణం. ఇది కేవలం ఒక రాజకీయ ఎంపిక కాదు, రాజ్యాంగ సమానత్వానికి అడ్డంకి. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో రిజర్వేషన్లు మరింత కీలకం. 73వ, 74వ రాజ్యాంగ సవరణలు (1992) పంచాయతీలు, మున్సిపాలిటీలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అందించాలని స్పష్టం చేశాయి. ఆర్టికల్ 243డి(6), 243టి(6)లు దీనిని నిర్ధారిస్తాయి. అయితే, సుప్రీం కోర్టు తీర్పులు ఈ రిజర్వేషన్లను 50%కు పరిమితం చేశాయి. ఇది రాష్ట్రాల్లో ఓబీసీల జనాభా ప్రమాణానుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయడాన్ని అడ్డు కుంటోంది. ఉదాహరణకు, మహారాష్ట్రలో 2021లో సుప్రీంకోర్టు ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేసింది. ఇందులో 'ట్రిపుల్ టెస్ట్' విధించబడింది: స్థానిక సంస్థల్లో వెనుకబడినట్టున్న వర్గాలకు ప్రత్యేక కమిషన్, డేటా ఆధారిత రిజర్వేషన్, మొత్తం 50% మించకూడదు.ఈ ట్రిపుల్ టెస్ట్ రాష్ట్రాలకు భారం. మధ్యప్రదేశ్లో 27% ఓబీసీ రిజర్వేషన్ సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ప్రతిపాదన హైకోర్టులో ఆగిపోయింది. ఇవి రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఓబీసీలు జనాభాలో 50%కు మించి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇటీవలి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు వివాదాస్పదమయ్యాయి. ఈ పరిస్థితి యువత, విద్యార్థులకు అన్యాయం చేస్తోంది. 50% పరిమితి ఒక కృత్రిమ అడ్డంకి. ఓబీసీలు 52% జనాభా ఉన్నప్పటికీ, వారి ప్రాతినిధ్యం తక్కువ. ఇది రాజ్యాంగ ఆర్టికల్ 15(4), 16(4)ల ఉద్దేశ్యానికి విరుద్ధం. రిజర్వేషన్ అనేది సమానత్వాన్ని సాధించడానికి, మెరిట్ను బలపరచడానికి. ప్రమాణానుగుణ రిజర్వేషన్లు డేటా ఆధారంగా ఉంటే, సమాజం మొత్తం మేలు పొందుతుంది. జాతీయ జనాభా లెక్కల్లో కులాల వారీగా డేటా సేకరించాలి. ఇప్పటి వరకు 2011 సెన్సస్ డేటా మాత్రమే ఉంది, ఇది పాతది. ఈ పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ సవరణలు అవసరం. ఆర్టికల్ 15, 16లో ప్రమాణానుగుణ రిజర్వేషన్లు స్పష్టం చేయాలి. 50% మించిన రిజర్వేషన్ చట్టాలను 9 వ షెడ్యూల్లో చేర్చాలి. 9 వ షెడ్యూల్ జుడీషియల్ రివ్యూ నుంచి రక్షణ ఇస్తుంది. తమిళనాడులో 69% రిజర్వేషన్ ఇందుకు ఉదాహరణ. ఇది సఫలమైంది. రాజకీయ నాయకులు ఈ అంశంపై చర్చించాలి. పార్లమెంట్లో బిల్ ప్రవేశపెట్టాలి. వెనుకబడిన వర్గాల సంఘాలు సత్యాగ్రహాలు, పబ్లిక్ క్యాంపెయిన్లు చేస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం. అయితే, 50% పరిమితి తొలగించడం వల్ల సాధారణ వర్గాలకు అన్యాయం జరుగుతుందనే భయాలు ఉన్నాయి. కానీ రిజర్వేషన్ అనేది జీరో–సమ్ గేమ్ కాదు. ఇది సమాజాన్ని మొత్తం ఉద్ధరిస్తుంది. ముగింపుగా, 50% పరిమితి ఇప్పుడు సామాజిక న్యాయానికి అడ్డంకి. దీనిని తొలగించి, ప్రమాణానుగుణ రిజర్వేషన్లు అమలు చేయాలి. ఇది మన రాజ్యాంగ ఆశయం. రాజకీయాలు, న్యాయవ్యవస్థ, సమాజం కలిసి పని చేయాలి. సమాన భారతదేశం కోసం ఇది అవసరం.

## నిశ్శబ్ద రాజీనామా: హైదరాబాద్ ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న కొత్త సంస్కృతి

భారత కార్పొరేట్ రంగాన్ని నిశ్శబ్దంగా కుదిపేస్తున్న కొత్త ట్రెండ్ "క్వైట్ క్విటింగ్" (నిశ్శబ్ద రాజీనామా). ఇది ఉద్యోగం వదిలేయడం కాదు. పనిపట్ల ఆసక్తి సమర్పణ వదిలేయడం. రోజూ ఆఫీసుకు హాజరు అవుతున్నా, మీటింగ్స్లో కూర్చున్నా, " నా పనికి మించి ఎందుకు చేయాలి? అన్న ధోరణి పెరుగుతోంది. హైదరాబాద్లోని హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ఐటి హబ్లలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.ఉద్యోగుల ఉత్సాహం మరియు నిబద్ధత గణనీయంగా తగ్గిపోతున్నదనే సంకేతాలు లభిస్తున్నాయి. టెక్కిలు తీవ్ర ఒత్తిడి, బర్న్ అవుట్తో బాధపడుతూ, చాలా మంది కొత్త అవకాశాల కోసం వెతుకుతున్నారు. మంచిపని చేసినా రికగ్నిషన్ లేకపోవడం, టాక్సిక్ వర్క్ కల్చర్, సపోర్ట్ లేకుండా ఓనర్షిప్ డిమాండ్ చేయడం, అన్రియలిస్టిక్ డెడ్లైన్స్, తగిన వేతనం లేకపోవడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణాలుగా కనిపిస్తున్నాయి. "హస్టల్ కల్చర్" కారణంగా వర్కర్లు మెంటల్ హెల్త్ సమస్యలతో సతమతమవుతుండటంతో చాలా మంది హై - ప్రెషర్ కార్పొరేట్ జాబ్స్ వదిలి యోగా టీచర్లుగా లేదా కొత్త రంగాల్లో అడుగుపెడుతున్నారు. క్వైట్ క్విటింగ్ నుండి "క్వైట్ క్రాకింగ్" (మానసికంగా బ్రేక్ అవడం) దిశగా కూడా ఉద్యోగులు వెళ్తున్నారు. ఈ పరిస్థితిని తక్షణమే మార్చేందుకు ఇండియన్ కంపెనీలు టాక్సిన్ కల్చర్కు చెక్ పెట్టి, నిజమైన రికగ్నిషన్, ఫెయిర్ సాలరీ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్, మెంటల్ హెల్త్ సపోర్ట్ వంటి అంశాలను ప్రాధాన్యత ఇవ్వాలి. లేకపోతే టాలెంట్ లాస్, కాంపిటీషన్లో వెనుకబడటం అనివార్యం. హైదరాబాద్ మాత్రమే కాదు, మొత్తం కార్పొరేట్ ఇండియాకు ఇది స్పష్టమైన వేక్ అప్ కాల్ పని పట్ల ఉద్యోగులు మానసిక బంధం కోల్పోతే కంపెనీల భవిష్యత్తు కూడా కోల్పోతుంది.

– చల్లా బాలాజీ, అంచిత గోయల్, పంకజ్ గోస్వామి, గోవాఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (జిఐఎం)

## యాపిల్ సీఈవో గురించి జోరుగా చర్చ టిమ్ కుక్ తర్వాత ఎవరు?



ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు? ఈ అంశం గత కొంతకాలంగా టెక్ సర్కిళ్లలో చర్చ జరుగుతూనే ఉంది. ప్రస్తుత సీఈవో టిమ్ కుక్ వచ్చే నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు.
ఈ నేపథ్యంలో ఆయన వారసుడి అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఈ క్రమంలోనే యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగం బాధ్యతలు చూస్తున్న వైస్ ప్రెసిడెంట్ జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. యాపిల్‌తో టర్నస్‌కు 24 ఏళ్లుగా అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. (2011లో సీఈవోగా బాధ్యతలు చేపట్టినప్పుడు టిమ్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే.) కేవలం హార్డ్‌వేర్ బాధ్యతలే కాదు.. యాపిల్ సంస్థలో కీలక నిర్ణయాల్లో తీసుకునే అతికొద్దిమంది వ్యక్తుల్లో టర్నస్ ఒకరు. ఇటీవల లండన్‌లో ఐఫోన్ 17 ఈవెంట్‌లో ఐఫోన్ ఎయిర్‌ను ఆయనే పరిచయం చేశారు. ప్రస్తుతం యాపిల్‌లో ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను పరిగణనలోకి తీసుకుంటే చాలా చిన్నవారున్నారు.. లేదంటే రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నవారు ఉన్నారు. టర్నస్ మధ్య వయస్కుడు కావడం కలిసొచ్చే అంశం.
కంపెనీలోని ఇతర వ్యక్తులతో పాటు టిమ్ కుక్ దగ్గరా టర్నస్‌కు మంచి పేరుంది. అత్యవసర పరిస్థితులు తలెత్తితే యాపిల్ సీవోవోగా ఉన్న సబిహ్ ఖాన్ లేదా రిటైల్ హెడ్ డీర్డ్రే ఓ'బ్రియిన్ తాత్కాలికంగా సీఈవో బాధ్యతలు చేపట్టొచ్చు. ప్రణాళిక ప్రకారమే ముందుకెళితే టర్నస్‌కే అవకాశాలు మెండుగా ఉన్నాయని టెక్ విశ్లేషకులు చెబుతున్నారు.
అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశంపై ఇప్పటివరకు టిమ్ కుక్ తన మనసులో మాట బయటపెట్టలేదు. ఒకవేళ కొత్త సీఈవో వస్తే ఈ పోటీ ప్రపంచంలో యాపిల్‌ను అంతే సమర్థంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బృహత్తర బాధ్యత అతనిపై ఉంటుంది.

## రెసిడెన్షియల్ ఏరియాల్లో ఈవీ చార్జింగ్ విస్తరణ



జెఎస్‌డబ్ల్యూఎం జి మోటార్ ఇండియా, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కాన్ఫిడెంట్ గ్రూప్ మరియు సాంకేతిక భాగస్వామి ఐఓనేజ్ టెక్నాలజీస్ సహకారంతో ఈవీ చార్జింగ్ వేదికలను నివాస సముదాయాల్లో ఏర్పాటు చేయడంపై దృష్టిసారించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 800కి పైగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, "ఎంజీ చార్జ్" కార్యక్రమం ద్వారా 1000 రోజులలో 1000 చార్జర్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నగర ప్రాంతాల్లో ఈవీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, నివాస ప్రాజెక్టుల్లో చార్జింగ్ వసతులు అందుబాటులోకి తేవడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. ఐఓనేజ్ టెక్నాలజీస్ అందించే అధునాతన ప్లాట్‌ఫామ్ ద్వారా నివాసితులు సులభంగా చార్జింగ్‌కి టైం బుక్ చేయడం, సెషన్‌ను పర్యవేక్షించడం సాధ్యమవుతోంది. కేరళలోని తొమ్మిది కాన్ఫిడెంట్ గ్రూప్ ప్రాపర్టీల్లో ఇప్పటికే విజయవంతంగా చార్జింగ్ సదుపాయాలు అమలయ్యాయి. 2028 నాటికి 5000కు పైగా నివాస సముదాయాల్లో చార్జింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా ఉంచారు. ఈ ప్రాజెక్టులు దేశంలో పచ్చదన జీవనశైలిని ప్రోత్సహించడమే కాకుండా, ఆధునిక నివాస ప్రాంగణాల్లో ఈవీ చార్జింగ్‌ను మూల భాగంగా మార్చుతున్నాయి.

### రోల్స్-రోయిస్ ఇండియాలో శశి ముఖుందన్‌కు కీలక బాధ్యత

రోల్స్-రోయిస్ సంస్థ శశి ముఖుందన్‌ను "ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ %-% ట్రాన్స్ఫర్మేషన్ ఇండియా"గా నియమించింది. ఈ కొత్త పాత్రలో ఆయన భారత ప్రభుత్వంతో సంబంధాలు, వ్యాపార వ్యూహాల కలపడం వంటి కీలక బాధ్యతలు చేపడతారు. రోల్స్-రోయిస్ భారతదేశంలో తన కార్యకలాపాలను మరింత వేగంగా విస్తరించేందుకు ఇది భాగమవుతుంది. శతాబ్ద కాలంగా భారతదేశంలో ఉన్న రోల్స్-రోయిస్, సివిల్ ఏరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ వంటి కీలక రంగాల్లో దేశానికి శక్తిని, సురక్షణను, కనెక్టివిటిని అందిస్తోంది. రోల్స్-రోయిస్ ఇప్పటికే భారత వాయుసేన, నౌకాదళం, ఆర్మీ, విమానయాన సంస్థలు, మరియు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కీలక భాగస్వామిగా ఉన్నది. కంపెనీ 2047 నాటికి స్వయంపూర్ణ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వామిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. శశి ముఖుందన్ అనుభవం ద్వారా సంస్థ భారతదేశంలో సహవ్యవస్థాపన, సహవ్యవసాయం మరియు సహనిర్మాణం వంటి కార్యక్రమాలను ముమ్మరంగా ముందుకు తీసుకెళ్లనుంది. 2024లో భారత్‌లో కంపెనీ ఆదాయం ̃147 మిలియన్ కాగా, దేశవ్యాప్తంగా తొమ్మిది కేంద్రాల్లో 4,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.

### వీవో దీపావళి ప్రచారం '#జాయ్ ఆఫ్ హోమ్‌కమింగ్' ప్రారంభం




వీవో తన కొత్త దీపావళి ప్రచార చిత్రాన్ని '#జాయ్ ఆఫ్ హోమ్‌కమింగ్' పేరుతో విడుదల చేసింది. దీపావళి అంటే కేవలం పండుగ రోజే కాదు, ఆ ముందు జరిగే సిద్ధతలూ ఎంతో ప్రాధాన్యత కలవని ఈ ప్రచారం వెల్లడిస్తుంది. అలుమినేటింగ్ లైట్స్ తగిలించడం, రంగోలీలు వేయడం, స్వీట్లు తయారు చేయడం వంటి చిన్న పనుల్లో ఉన్న ఆనందాన్ని ఈ కథనం హృద్యంగా చూపిస్తుంది. వీవో భారతదేశంలో గత దశాబ్దంగా ప్రజల్ని ఒకటిగా కలిపే, జ్ఞాపకాలను నిలిపే బ్రాండ్‌గా నిలిచిందని కంపెనీ పేర్కొంది. ఈ ప్రచార చిత్రంలో, తండ్రి తన ఇంటిని దీపావళికి ఒంటరిగా సిద్ధం చేస్తుంటారు. అనుకోకుండా ఒక పాత లేఖ తలపులను మేల్కొలిపి, కుమార్తె తన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు తిరిగి ఇంటికి వస్తుంది. వారు కలసి ఇంటిని అలంకరించడంతో దీపావళి సందర్భంగా అనుభవించే నిజమైన ఆనందం ఆప్యాయతగా వెలుగుతుంది. 'లైవ్ ద జాయ్' అనే తమ సూత్రానికి అనుగుణంగా, వీవో ఈ పండుగలో కుటుంబం, జ్ఞాపకాలు, మరియు ప్రేమలోని నిజమైన ఆనందాన్ని ప్రదర్శించింది.

### పేటీఎం కొత్తతరహా ఫీచర్ 'ప్లేబ్యాక్' - ఖర్చులను ర్యాప్‌గా వినిపించే ఏఐ మేజిక్




పేటీఎం తాజాగా 'ప్లేబ్యాక్' అనే వినూత్న ఫీచర్‌ను ప్రారంభించింది. ఇది వినియోగదారుల మునుపటి నెల ఖర్చులను ఏఐ సాయంతో వ్యక్తిగత ర్యాప్ పాటగా మార్చే దేశంలోనే తొలి ప్రయత్నం. పేటీఎం యాప్‌లోని 'బాలన్స్ %డ% హిస్టరీ' విభాగంలో ఈ ఫీచర్ లభ్యమవుతుంది. షాపింగ్, ఆహారం, ట్రావెల్, బిల్లులు వంటి ఖర్చులపై ఆధారపడి, వినియోగదారుల డేటాను సరదాగా వినిపించే ర్యాప్ పాటగా మార్చి వినోదంతో కూడిన ఆర్థిక అవగాహనను కలిగించేందుకు దీన్ని రూపొందించారు. ప్రస్తుతం ఇది బీటా దశలో ఉండగా, అధిక లావాదేవీలు చేసే కొంతమంది వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. వినియోగదారుల స్పందనపై ఆధారపడి ఈ ఫీచర్‌ను మరింత మెరుగుపరచనున్నారు. ఈ ఫీచర్ ద్వారా యువత ఆర్థిక వ్యవహారాల పట్ల ఆసక్తిని పెంచుకోవడం, ఖర్చులను విశ్లేషించుకోవడం సులభమవుతుంది. పేటీఎం ఇప్పటికే రిమైండర్లు, మంత్లీ స్పెండ్ సమ్మరీ, పర్సనలైజ్డ్ యూపీఐ ఐడీలు, హైడ్/అన్‌హైడ్ ట్రాన్సాక్షన్లు వంటి అనేక ఆవిష్కరణలతో వినియోగదారులకు సులభమైన ఆర్థిక నిర్వహణను అందిస్తోంది.

## పట్నాలో ఐటీసీ హోటల్స్ లగ్జరీ హోటల్ ఏర్పాటు



ఐటీసీ హోటల్స్ పట్నాలో లగ్జరీ హోటల్ ఏర్పాటు చేయడానికి కుమార్ ఇన్‌ఫ్రా హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడనున్న ఈ 140 గదుల హోటల్, బిహార్ టూరిజం అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వస్తోంది. ప్రభుత్వం నిర్వహించిన పోటీ టెండర్ ప్రక్రియలో ఈ ప్రాజెక్టును కుమార్ ఇన్‌ఫ్రా సొంతం చేసుకొని, ఐటీసీ హోటల్స్‌ను నిర్వహణ భాగస్వామిగా ఎంపిక చేసింది. ఈ లగ్జరీ హోటల్ పట్నాలో మాత్రమే కాకుండా బిహార్ రాష్ట్రంలోనూ విలాసవంతమైన వసతి, భోజన అనుభవాలకు నూతన ప్రమాణంగా నిలవనుంది. ఐటీసీ హోటల్స్ డైరెక్టర్ అనిల్ ఛడ్డా ప్రకారం, ఈ హోటల్ రాష్ట్ర సాంస్కృతిక సంపదను ప్రతిబింబించేలా, ప్రాంతీయ కళలు, శిల్పాలు, ఆచారాల మేళవింపుతో అందించబడుతుంది. మరోవైపు, ఈ ప్రాజెక్టు ద్వారా పట్నాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ, వ్యాపార, విహార ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### హ్యుందాయ్-ఫిల్మ్‌ఫేర్ భాగస్వామ్యం మూడో సంవత్సరం కొనసాగింపు



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌తో భాగస్వామ్యాన్ని మూడవ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ సినిమా రంగంతో ఉన్న భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, దేశవ్యాప్తంగా కోట్లాది వినియోగదారులతో అనుబంధాన్ని మరింతగా లోతుగా ఏర్పరచాలన్న లక్ష్యాన్ని సంస్థ వెల్లడించింది. ఈ ఏడాది ఈ భాగస్వామ్యం ప్రత్యేకతను సంతరించుకున్నది, ఎందుకంటే హ్యుందాయ్ క్రెటా ‌ "కింగ్ ఆఫ్ ఎస్‌యూవీలు" ‌ భారత్‌లో దశాబ్దకాల నాయకత్వాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన క్రెటా కింగ్, ఫిల్మ్‌ఫేర్ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. హ్యుందాయ్ తన విద్యుత్ వాహన శ్రేణి, సామాజిక బాధ్యతా కార్యక్రమాలు వంటి అంశాల ద్వారా సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉన్నది. 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' అనే దృక్కోణంతో సంస్థ, సాంకేతికతను భావోద్వేగంతో మిళితం చేస్తూ . ఈ భాగస్వామ్యం ద్వారా, హెచ్‌ఎంఐఎల్ కేవలం చలనశీలతను మాత్రమే కాకుండా, భారతదేశ సాంస్కృతిక మైలురాళ్లను కూడా జరుపుకోవడం ద్వారా కస్టమర్లతో తన నిశ్చితార్థాన్ని బలోపేతం చేస్తూనే ఉంది, శాశ్వత విలువను అందించడానికి సాంకేతికతను భావోద్వేగంతో మిళితం చేస్తుంది.

## ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు.. 25 వేలు దాటిన నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ మన సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 25 వేల మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 81,274.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,207.17) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,846.42 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 582.95 పాయింట్ల లాభంతో 81,790.12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 183.40 పాయింట్ల లాభంతో 25,077.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఎటెర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, ట్రెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ రాణించగా.. హాంకాంగ్ నష్టాల్లో ముగిసింది. చైనా, దక్షిణ కొరియా మార్కెట్లు పనిచేయలేదు. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,943.57 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## కెనరా రొబెకో ఎఎంసి ఐపిఓ అక్టోబర్ 9 ప్రారంభం




కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను అక్టోబర్ 9, 2025న ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్ పూర్తిగా ప్రమోటర్ షేర్ హోల్డర్లు ‌ కెనరా బ్యాంక్ మరియు ఓరిక్స్ కార్పొరేషన్ యూరోప్ ఎన్.వి. ‌ ద్వారా షేర్ల అమ్మకాల రూపంలో ఉంటుంది. మొత్తం 49,854,357 ఈక్విటీ షేర్లు అమ్మకానికి ఉంచబడతాయి. ప్రతి షేరుకి ధర పరిధిని ₹253 నుండి ₹266గా నిర్ణయించారు.
కనీసంగా 56 షేర్లను మరియు ఆ తరువాత 56 షేర్ల మల్టిపుల్‌లో బిడ్ చేయవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ తేదీ అక్టోబర్ 8 కాగా, సాధారణ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ తేదీలు అక్టోబర్ 9 నుంచి 13 వరకు ఉంటాయి. ఈ ఇష్యూలో షేర్లను బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై లిస్ట్ చేయనున్నారు.
ఈ బుక్ బిల్డింగ్ ప్రక్రియలో ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, యాక్సిస్ క్యాపిటల్ మరియు జేఎం ఫైనాన్షియల్స్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఆఫర్‌లో 50% వరకు షేర్లు అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్లకు , కనీసం 15% షేర్లు నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు , మరియు కనీసం 35% షేర్లు రిటైల్ వ్యక్తిగత ఇన్వెస్టర్లకు కేటాయించబడతాయి.
అంతేకాకుండా, యాంకర్ ఇన్వెస్టర్ల కోటాలో ఒక మూడో వంతు షేర్లు దేశీయ మ్యూచువల్ ఫండ్లకు కేటాయించబడతాయి.
అభ్యర్థులు (యాంకర్ ఇన్వెస్టర్లు తప్ప) తమ దరఖాస్తులను తప్పనిసరిగా ఎఎస్బిఎ విధానంలో సమర్పించాల్సి ఉంటుంది. అంటే, అభ్యర్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు లేదా యూపీఐ %×ఐ% ఇచ్చి, తమ ఖాతాల్లో బిడ్ మొత్తం బ్లాక్ చేయించాలి.
ఐపిఓ సంబంధిత పూర్తి సమాచారం కోసం అభ్యర్థులు కంపెనీ వెబ్‌సైట్‌లోని రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను చదవాలి.

## స్యామ్సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ లో భారీ రాయితీలు




స్యామ్సంగ్ భారతదేశంలో దీపావళి పండుగను పురస్కరించుకుని తన వార్షిక ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో వినియోగదారులకు ఇంటెలిజెంట్ ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభిస్తున్నాయి. గెలాక్సీ ఎయిఐ ఆధారిత స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్లు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు ధరలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. ఈ ఫెస్ట్‌లో గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, ఫ్లిప్7, ఎస్25 అల్ట్రా, ఎస్24 ఎఫ్ఈ వంటి ప్రీమియం స్మార్ట్‌ఫోన్లు 53% వరకు తగ్గింపుతో అందుబాటులో ఉన్నాయి. గెలాక్సీ బుక్5 ప్రో 360 ల్యాప్‌టాప్‌లు 59% వరకు తగ్గింపు మరియు ₹17,490 వరకు బ్యాంక్ డిస్కౌంట్‌తో లభిస్తున్నాయి. అలాగే, ట్యాబ్లెట్లు, వాచీలు, బడ్స్ వంటి ఉపకరణాలపై 50% వరకు తగ్గింపులు ఉన్నాయి. టీవీల్లో ఫ్రేమ్ మరియు నియో క్యూఎల్ఇడి మోడళ్లపై 51% వరకు తగ్గింపుతో పాటు ఉచిత సౌండ్‌బార్ లేదా రెండవ టీవీ లభిస్తుంది. 30 నెలల వరకు ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ బోనస్ మరియు 3 ఏళ్ల వారంటీతో కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, మైక్రోవేవ్‌లు మరియు ఎసి లపై 48% వరకు తగ్గింపు, పొడిగించిన వారంటీ మరియు సౌకర్యవంతమైన ఫైనాన్సింగ్ ఎంపికలు ఉన్నాయి. వినియోగదారులు హెచ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ తదితర ప్రధాన బ్యాంకుల కార్డుల ద్వారా 27.5% వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు (గరిష్టంగా ₹55,000 వరకు). బజాజ్ ఫైనాన్స్ ద్వారా టీవీలు మరియు డిజిటల్ అప్లయెన్స్‌లపై దీర్ఘకాలిక ఈఎంఐ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఫెస్ట్ శామ్సంగ్.కామ్, సామ్‌సంగ్ షాప్ యాప్ మరియు సామ్‌సంగ్ ఎక్స్క్లూసివ్ స్టోర్లలో లభించనుంది.

## దీపావళి వేళ ఐటీ మోసాలపై క్విక్‌హీల్ హెచ్చరిక



దీపావళి పండుగ సందర్భంగా ఆన్‌లైన్ షాపింగ్ పెరిగిన నేపథ్యంలో, సైబర్ మోసాల సంఖ్య పెరుగుతోందని క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్ హెచ్చరించింది. సీక్రెట్ ల్యాబ్స్ పరిశోధకులు వెల్లడించిన వివరాల ప్రకారం, నకిలీ వెబ్‌సైట్లు, మోసపూరిత యాప్‌లు, మరియు డూప్లికేట్ బుకింగ్ పోర్టల్స్ ద్వారా వినియోగదారులను మోసగిస్తున్నారు. ఏఐ ఆధారిత టూల్స్‌తో వీటి రూపకల్పన మరింత నిజమైనట్లుగా కనిపించడంతో మోసపోవడం సులభమవుతోంది. ప్రముఖంగా ఐదు రకాల మోసాల పద్ధతులు గుర్తించబడ్డాయి: నకిలీ ట్రావెల్ బుకింగ్ సైట్‌లు, ఫేక్ ఈ-కామర్స్ డీల్స్, తప్పుడు ఈవెంట్ టికెటింగ్, క్యూఆర్ కోడ్ మోసాలు, మరియు ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన ఫిషింగ్ దాడులు. వినియోగదారుల గత సెర్చ్ హిస్టరీ, సోషల్ మీడియా డేటాను ఆధారంగా చేసుకుని, మోసగాళ్లు విశ్వసనీయంగా కనిపించే మెసేజ్‌లు పంపుతున్నారు.
భవిష్యత్తులో జరిగే లావాదేవీలను ఎత్తుకునే విధంగా, పరికరాల్లోకి మాల్వేర్ పంపించే మోసాలు కూడా నమోదయ్యాయి. ఇప్పటికే లీకైన ఆధార్, పాస్‌పోర్ట్ వంటి వివరాలను ఉపయోగించి, 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. నకిలీ అధికారులుగా నటిస్తూ, ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరింపులు చేస్తున్నారు. క్విక్ హీల్ వినియోగదారులకు కొన్ని జాగ్రత్తల్ని సూచించింది: అపరిచిత లింకులు క్లిక్ చేయకుండా ఉండటం, యుపిఐ లావాదేవీలను రెండు సార్లు తనిఖీ చేయడం, ఎప్పటికప్పుడు సాంకేతిక అప్డేట్లు చేయడం, మరియు ఏదైనా అనుమానాస్పద చర్యను cybercrime.gov.in లో రిపోర్ట్ చేయడం. అలాగే, వారి AntiFraud.AI టూల్ ద్వారా రియల్ టైం ఫిషింగ్ డిటెక్షన్, స్కామ్ కాల్ హెచ్చరికలు అందుబాటులో ఉన్నాయని సంస్థ తెలిపింది.

## మోనాష్-టాటా కెమికల్స్ ఒప్పందం గట్ ఆరోగ్య పరిశోధన




మలేషియాలోని మోనాష్ యూనివర్సిటీ మరియు టాటా కెమికల్స్ లిమిటెడ్ ఆరోగ్యంపై దృష్టి సారించిన పరిశోధన కోసం ఒక గొప్ప భాగస్వామ్యాన్ని ఏర్పరిచాయి. ఈ రెండు సంస్థలు "గట్ మైక్రోబయోమ్" మరియు "గట్ హెల్త్" పై రెండు ప్రధాన ప్రాజెక్టుల కోసం ఒప్పందం కుదుర్చుకున్నాయి. గట్ ఆరోగ్యం ద్వారా దీర్ఘకాలిక జబ్బుల నివారణ సాధ్యమవుతుందన్న పరిశోధనతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యరంగంలో కొత్త పరిష్కారాలకు దారితీస్తుందని ఆశిస్తున్నారు. ఈ పరిశోధనల్లో భాగంగా "లీకీ గట్" లక్షణాలను తగ్గించడంలో పోస్ట్‌బయోటిక్స్ పాత్రను విశ్లేషిస్తారు.
ఇది సెల్ మరియు జెనెటిక్ స్థాయిలో ఇన్ఫ్లమేషన్ ఎలా ప్రభావితం అవుతుందో తెలియజేస్తుంది. ఇందులో ఇమ్యూన్ సిస్టమ్, ట్రాన్స్‌క్రిప్టోమిక్ మరియు ఎపిజెనెటిక్ ప్రొఫైలింగ్‌లు వినియోగిస్తారు.
దీని వల్ల భవిష్యత్తులో గట్ ఆరోగ్యానికి సంబంధించి చికిత్సా మార్గాలపై స్పష్టత ఏర్పడనుంది. ఇంకా, వృద్ధుల్లో తరచూ కనిపించే బ్లోటింగ్, రిఫ్లక్స్, అజీర్ణం వంటి సమస్యలపై కూడా పరిశోధన జరుగుతుంది. వారిలో లాభదాయకమైన గట్ బ్యాక్టీరియా పెరగడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ఫ్రక్టోలిగోసాకరైడ్ (ఫాస్) సప్లిమెంటేషన్ పై అధ్యయనం చేయనున్నారు. ఇది వృద్ధుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక, వారి జీవనావధిని పెంచే అవకాశం కూడా ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా పరిశోధన పరంగా టాటా కెమికల్స్ 'సర్వింగ్ సోసైటీ త్రూ సైన్స్' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. పరిశ్రమల అభివృద్ధి, శాస్త్రీయ విశ్లేషణ, మరియు సామాజిక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మోనాష్ యూనివర్సిటీతో కలిసి పనిచేయడం ద్వారా సమాజానికి లాభదాయకమైన, దీర్ఘకాలిక పరిష్కారాలు అందించాలనే దిశగా ఇది ఒక మంచి ముందడుగు.

## పసిడి రికార్డు పరుగు.. 10 గ్రాములు @ 1.23 లక్షలు



బంగారం ధర దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది.
అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపుతున్నారని చెబుతున్నారు.
పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.
ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

## టాటా స్మారక కేంద్రంలో రూ.380 కోట్లతో ఎన్ఎస్ఈ క్యాన్సర్ ఆసుపత్రి

ముంబయి: టాటా స్మారక కేంద్రం లో క్యాన్సర్ చికిత్స కోసం 11 అంతస్థుల మల్టీ-స్పెషాల్టీ ఆసుపత్రిని రూ.380 కోట్లతో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌నిర్మించబోతున్నట్లు ఆదివారం ప్రకటించింది. నవీ ముంబయిలో టీఎంసీ నిర్వహిస్తున్న ఏసీటీఆర్ఈసీలో క్యాన్సర్ ఆసుపత్రి బ్లాక్, ఎముక మజ్జ మార్పిడి కేంద్రాన్ని నిర్మించబోతున్నట్లు ఎన్ఎస్ఈ తెలిపింది. ఎల్ అండ్ టీ ఈ ఆసుపత్రి పనులను చేపడుతుండగా, ఆదివారం భూమి పూజ జరిగింది. దేశంలోనే అతి పెద్ద బీఎంటీ కేంద్రం ఇదేనని ఎన్ఎస్ఈ తెలిపింది. ఈ ఆసుపత్రి ఏటా సుమారు 1.3 లక్షల మంది ఔట్ పేషెంట్ల కు సేవలందిస్తుందని, 600 కంటే ఎక్కువ మందికి బీఎంటీ చికిత్సలను అందిస్తుందని పేర్కొంది.

## మెడ్ట్రానిక్ భారత్‌లో ఎండోఫ్లిప్ 300 లాంచ్



హెల్త్‌కేర్ టెక్నాలజీలో అగ్రగామి అయిన మెడ్ట్రానిక్, భారత్‌లోఎండోఫ్లిప్™ 300 ఇంపీడెన్స్ ప్లానిమెట్రీ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఇది ఈసోఫాగస్, పైలోరస్ మరియు ఎనల్ స్ఫింక్టర్ ప్రాంతాలలో మోటిలిటీ డిజార్డర్లను గుర్తించేందుకు ఎండోస్కోపీ సమయంలో తక్షణ ఫలితాలు ఇచ్చే విప్లవాత్మక పరికరం. మినిమల్ ఇన్వేసివ్ పద్ధతిలో పని చేసే ఈ టెక్నాలజీ, బాలూన్ క్యాథెటర్ ద్వారా వ్యాసం, ఒత్తిడి కొలతల ఆధారంగా టిష్యూ డిస్టెన్సిబిలిటీని అంచనా వేస్తుంది. ఈసోఫాగియల్ మోటిలిటీ డిజార్డర్లు చాలాసార్లు జిఇఆర్డి లాంటి వ్యాధులతో గలికిపోయి తప్పుగా నిర్ధారించబడతాయి. ఎండోఫ్లిప్™300 టెక్నాలజీ డయాగ్నోసిస్‌ను మొదటి ఎండోస్కోపీ నుంచే ఖచ్చితంగా చేయడంలో సహాయపడుతుంది, తద్వారా చికిత్సా ప్రణాళికను వేగవంతం చేయడం సాధ్యమవుతుంది. శస్త్రచికిత్స సమయంలో ఫండోప్లికేషన్ కట్టుదిట్టతను లేదా మయోటమీ సమర్థతను మరియు ర్యంగా అంచనా వేయగల సామర్థ్యం ఈ పరికరం ప్రత్యేకత. మెడ్ట్రానిక్ సీనియర్ డైరెక్టర్ అభిషేక్ భార్గవ ప్రకారం, ఈ టెక్నాలజీ భారతదేశంలో గ్యాస్ట్రోఎంటరాలజీ చికిత్సా ప్రమాణాలను మరింతగా మెరుగుపరచనుందని తెలిపారు.

### ఫోన్‌పే-ఉత్కర్ష్ బ్యాంక్ భాగస్వామ్యంతో "విష్ క్రెడిట్ కార్డ్" ప్రారంభం

ఫోన్‌పే మరియు ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సంయుక్తంగా "విష్ క్రెడిట్ కార్డ్"ను అక్టోబర్ 6న విడుదల చేశాయి. ఇది ఫిక్స్‌డ్ డిపాజిట్ ఆధారిత రూపే క్రెడిట్ కార్డ్, ప్రత్యేకించి క్రెడిట్‌కు కొత్తగా ఉన్న వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. ఈ కార్డు కోసం ఫోన్‌పే యాప్‌లో నేరుగా అప్లై చేసుకోవచ్చు, దీని ద్వారా వినియోగదారులకు సులభమైన, వేగవంతమైన డిజిటల్ అనుభవం లభిస్తుంది. విష్ కార్డు ద్వారా కేవలం ₹2000తో ఎఫ్‌డి ప్రారంభించి, క్రెడిట్ కార్డు పొందవచ్చు. ఎఫ్‌డి వడ్డీ ఆదాయం కలిగించడంతో పాటు, కార్డు సెక్యూరిటీగా పనిచేస్తుంది. ఇది యుపిఐ ద్వారా రూపే క్రెడిట్ కార్డు లావాదేవీలు చేయడానికి కూడా అనుమతిస్తుంది. స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు, గృహిణులు, జెన్జెడ్ యువత, మరియు చిన్న పట్టణాల వినియోగదారులకు ఇది చవకగా, సురక్షితంగా, అందుబాటులో ఉండే ఉత్తమ ఎంపికగా నిలవనుంది. ఈ క్రెడిట్ కార్డు వినియోగదారులను క్రెడిట్ ప్రపంచంలోకి ప్రవేశింపజేసి, వారి క్రెడిట్ స్కోర్ మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తుంది.

### ఉద్యమ్ వ్యాపార్ "ఇస్త్రీ ప్రాజెక్ట్" ₹100 కోట్ల ఆదాయ వృద్ధి సాధన



ఉద్యమ్ వ్యాపార్ అమలు చేస్తున్న ఇస్త్రీ ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా ఉన్న వీధి ఇస్త్రీ వ్యాపారుల ఆదాయాన్ని ₹100 కోట్ల మేర పెంచినట్లు సెప్టెంబర్ 2025 నాటికి ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పాతకాలపు బొగ్గు ఆధారిత ఇస్త్రీ పెట్టెలను, తక్కువ ధరలపై ఎల్పీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలుగా మార్చడానికి సహాయం అందించారు. ఇందుతో ఇస్త్రీ వ్యాపారులు ఇంధన ఖర్చును సగానికి తగ్గించుకోగలిగారు, రోజుకు అదనంగా 2 గంటలు పని చేయగలగడంతో ఆదాయం సగటున 25% పెరిగింది. అంతేకాక, ఆరోగ్యానికి మేలు కలిగే ఎల్పీజీ వాడకంతో, ప్రతి సంవత్సరం 6,000 టన్నులకిపైగా సిఓ2 ఉద్గారాలు తగ్గాయి. ప్రాజెక్ట్ 4 సంవత్సరాల్లో 1 నగరం నుంచి 5 నగరాలకు విస్తరించి, 8,000కి పైగా ఇస్త్రీ వ్యాపారులను ప్రోత్సహించింది. క్రిష్ణన్ రంగనాథన్, కో-ఫౌండర్ మాట్లాడుతూ: "దేశ ఆర్థిక నిర్మాణంలో చిన్న స్థాయి వ్యాపారులు ముఖ్య పాత్రధారులు. వీరికి సరైన మద్దతు అందిస్తే, విశేషమైన మార్పులు సాధ్యమవుతాయి." ప్రాజెక్ట్ అధిపతి సిరిల్ జోసెఫ్ ప్రకారం, ఇది కేవలం ఇంధన పొదుపు కాదు, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్యమంగా మారిందన్నారు. ఈ విజయంతో, భారతదేశాన్ని "కోల్ ఐరన్ బాక్స్" రహిత దేశంగా మార్చేందుకు వచ్చే దశాబ్దంలో లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యమ్ వ్యాపార్, ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు, దాతృసంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

### హెచ్‌సిఎల్‌టెక్ - ఎంఐటి మీడియా ల్యాబ్ భాగస్వామ్యంతో అభివృద్ధి




ప్రపంచ ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) కు చెందిన ళ%ఌ% మీడియా ల్యాబ్ తో హెచ్‌సిఎల్‌టెక్ భాగస్వామ్యం ప్రకటించింది. దీని ద్వారా రాబోయే తరం కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో సంయుక్త పరిశోధన చేపట్టనున్నారు. ఈ భాగస్వామ్యంతో హెచ్‌సిఎల్‌టెక్కు ఎంఐటి ల్యాబ్ లోని శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు ఇన్నోవేటర్లతో నేరుగా కలిసి పనిచేసే అవకాశం లభిస్తుంది. ప్రయోజనకరమైన, మానవ కేంద్రిత టెక్నాలజీ అభివృద్ధికి ఇది దోహదపడనుంది. ఎంఐటి మీడియా ల్యాబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెసికా రోసెన్‌వోర్సెల్ మాట్లాడుతూ, "ఏఐ అభివృద్ధిలో కీలక దశలో హెచ్‌సిఎల్‌టెక్ లాంటి భాగస్వాముల ప్రవేశం ద్వారా, మానవునికి మేలు చేసే టెక్నాలజీ రూపుదిద్దుకుంటుందని విశ్వసిస్తున్నాం" అన్నారు. హెచ్‌సిఎల్‌టెక్ సిటిఓ విజయ్ గుంటూరు మాట్లాడుతూ, "ఎంఐటి లాంటి అగ్రశ్రేణి పరిశోధనా సంస్థతో కలిసి, నిజమైన ప్రభావాన్ని చూపే ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం" అన్నారు.

### థర్ ఎనర్జీ 5 లక్షల ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ మైలురాయి దాటింది




భారతదేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఆథర్ ఎనర్జీ, తమ 5,00,000వ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను తమిళనాడులోని హోసూర్ ఉత్పత్తి కేంద్రం నుంచి విడుదల చేసి, ఒక కీలక మైలురాయిని సాధించింది. ఈ ప్రత్యేక వాహనం కంపెనీ ఫ్యామిలీ స్కూటర్ 'రిజ్టా', ఇది ప్రారంభమైన ఒకే సంవత్సరంలోనే ఆథర్ అభివృద్ధికి కీలకంగా మారింది. ఆథర్ సహ-సంస్థాపకుడు మరియు సిటిఓ స్వప్నిల్ జైన్ మాట్లాడుతూ, "ఈ విజయం మా ఇంజినీరింగ్ నాణ్యతను, ఉత్పత్తిలో ఉన్న స్థిరతను, మరియు వినియోగదారుల విశ్వాసాన్ని సూచిస్తుంది" అన్నారు. ప్రస్తుతం ఆథర్ సంవత్సరానికి 4.2 లక్షల స్కూటర్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండు ఫ్యాక్టరీలను హోసూర్‌లో నిర్వహిస్తోంది. పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు మహారాష్ట్రలో ఛత్రపతి సంభాజినగర్ వద్ద 'ఫ్యాక్టరీ 3.0'ను అభివృద్ధి చేస్తున్నారు. ఇది పూర్తయ్యిన తర్వాత సంస్థ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 1.42 మిలియన్ల స్కూటర్లకు చేరుకోనుంది. రిజ్టా విజయం ద్వారా ఆథర్ మెట్రో నగరాలతో పాటు టియర్-2, టియర్-3 నగరాల్లో విస్తరణను వేగవంతం చేస్తోంది, దేశవ్యాప్తంగా విద్యుత్ వాహన విప్లవాలులో కీలక పాత్ర పోషిస్తోంది.

### అమెజాన్ దీపావళి ఆఫర్లతో తెలంగాణలో ప్రీమియం కొనుగోళ్లు పెరుగుతున్నాయి




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025, సెప్టెంబర్ 22న ప్రారంభమైనప్పటి నుంచి తెలంగాణలో వినియోగదారులు విస్తృతంగా పాల్గొంటున్నారు. హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా కిచెన్ అప్లయన్సులు 130 శాతం, ప్రీమియం టీవీలు 25 శాతం, వెండి నాణేలు 15 రెట్లుపెరిగాయి. రూ.20,000 పైగా ధర గల స్మార్ట్‌ఫోన్లు, వాషర్ డ్రయర్లు, సౌండ్బార్లు వంటి ప్రీమియం ఉత్పత్తులపై ప్రజలు ఆసక్తిని చూపుతున్నారు. రోజువారీ అవసరాలు, గ్రాసరీ, ఫ్యాషన్, బ్యూటీ వంటి విభాగాల్లో కూడా కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. ఇకపోతే, బ్యూటీ ఉత్పత్తుల్లో 1.5 రెట్లు, పురుషుల గడియారాలు 12 రెట్లు, మహిళల ఫ్యాషన్ ఉత్పత్తులు 8 రెట్లు పెరిగాయి. గార్డెనింగ్ వస్తువులపై 75 శాతం పెరుగుదల నమోదైంది. అమెజాన్ పే ద్వారా వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. చిన్న, మధ్య తరహా వ్యాపారుల పాల్గొనటంతో వాణిజ్య విక్రయాలు పెరిగాయి. దీపావళి పండుగ నేపథ్యంలో వినియోగదారులకు తక్కువ ధరలకే ఉత్తమ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.

### మ్యాన్ ఫ్లీట్ పార్ట్నర్స్ ఐపిఓ కోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది



న్యూఢిల్లీ కేంద్రంగా ఉన్న చౌఫర్డ్ కార్ రెంటల్ సేవల సంస్థ మ్యాన్ ఫ్లీట్ పార్ట్నర్స్ లిమిటెడ్, తన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం సెబీ వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ ఐపిఓలో ₹10 ముఖ విలువతో 64.10 లక్షల ఈక్విటీ షేర్ల ఫ్రెష్ ఇష్యూ మరియు ప్రమోటర్ షేర్ హోల్డర్లు అమ్ముతున్న 16 లక్షల షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. కంపెనీ ఈ నిధులను ప్రధానంగా కొత్త వాహనాల కొనుగోలుకు ₹63.78 కోట్లు, అప్పుల తిరుగుబాటుకు ₹18.76 కోట్లు మరియు సాధారణ సంస్థ అవసరాలకు వినియోగించనుంది. మ్యాన్ ఫ్లీట్ 83 నగరాల్లో సేవలు అందిస్తోంది, వీటిలో 80 భారతదేశంలో ఉన్న నగరాలే. కార్పొరేట్, ప్రభుత్వ, హై-నెట్ వాల్యూ వ్యక్తులు మొదలైనవారికి లగ్జరీ, ప్రీమియం, ఎకానమీ సెగ్మెంట్లలో కార్ రెంటల్ సేవలు అందిస్తుంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు ₹95.27 కోట్ల ఆదాయం, ₹18.64 కోట్ల నికర లాభం (పిఎటి) వచ్చాయి, గత ఏడాదితో పోల్చితే తక్కువగా ఉన్నాయి. కంపెనీ గతంలో అమెరికా అధ్యక్షులు, ఉపాధ్యక్షుల భారత పర్యటనలకు ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించి పలు ప్రశంసల పత్రాలు కూడా పొందింది.

# సుప్రీం చీఫ్‌పై దాడికి యత్నం

- సిజెఐ పై చె ప్పులు విసిరేందుకు ఓ న్యాయవాది ప్రయత్నం
- సనాతన ధర్మాన్ని ఎద్దేవా చేసారంటూ ఆరోపణలు
- కొందరు న్యాయవాదులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం
- జరిగిన ఘటనపై సర్వత్రా ఆగ్రహం



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్కి చేదు అనుభవం ఎదురైంది. ఓ కేసులో వాదనలు వింటున్న జస్టిస్ బీఆర్ గవాయ్పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించారు. ఇది గమనించిన భద్రతా సిబ్బంది, మిగతా న్యాయవాదులు సదరు లాయర్ను అడ్డుకుని బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనతో కోర్టులో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.

సోమవారం ఉదయం ఓ కేసు విచారణ జరుగుతోంది. ఆ సమయంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ఉన్న వేదిక వద్దకు వెళ్లి బూటు విసిరేందుకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ న్యాయవాదిని అడ్డుకుని బయటకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో సనాతన ధర్మానికి అవమానం జరిగితే సహించేది లేదని ఆ న్యాయవాది గట్టిగా నినాదాలు చేశారు. సీజేఐ ఏమాత్రం కంగారు పడకుండా కోర్టులో ఉన్న న్యాయవాదులను తమ వాదనలు కొనసాగించమని కోరారు. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవని జస్టిస్ గవాయ్ తేల్చి చెప్పారు. అయితే దాడి యత్నం నేపథ్యంలో సుప్రీంకోర్టు వద్ద పలువురు న్యాయవాదులు ఆందోళన చేశారు. అయితే ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన ఓ కేసు పిటిషన్ను సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసిన నేపథ్యంలో ఈ దాడి యత్నం జరిగినట్లుగా తెలుస్తోంది. మధ్యప్రదేశ్ ఖజురహోలోని జవారీలో ఏడడుగుల విష్ణుమూర్తి విగ్రహాన్ని పునర్నిర్మించి, తిరిగి ప్రతిష్ఠించేందుకు ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ సమయంలో ఇది ప్రచార ప్రయోజన పిటిషన్లా ఉందనీ, వెళ్లి ఏదో ఒకటి చేయాలని మీ దేవుడినే అడగండని సీజేఐ పేర్కొన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని సీజేఐ జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాల్లో పలురకాల స్పందనలు వస్తున్నాయని తనకి ఒకరు చెప్పినట్లు పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా చిత్రీకరించడాన్ని ఆయన కోర్టులో ప్రస్తావించారు.

ఈ విషయంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందించారు. పదేళ్లుగా జస్టిస్ గవాయ్ తనకు తెలుసని, ఆయన అన్ని మతాలకు చెందిన ఆలయాలను సమాన భక్తి శ్రద్ధలతో సందర్శిస్తారని తెలిపారు. ఏ దేవుడినీ అవమానించాలన్న ఆలోచన కూడా చేయరని పేర్కొన్నారు. ప్రతి చర్యకూ సమానమైన ప్రతిచర్య ఉంటుందనే న్యూటన్ సిద్ధాంతాన్ని మనం నేర్చుకున్నామని, ప్రస్తుత సోషల్ మీడియా కాలంలో దీని అర్థం మారిపోయిందని చెప్పారు. ప్రతి చర్యకూ తప్పుడు, విపరీతమైన, అతి ప్రతిచర్య ఉంటోందని తెలిపారు. సంబంధంలేని అంశాలను తీసుకొచ్చి సీజేఐకి అంటగట్టారని స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ కూడా స్పందించారు. సోషల్ మీడియా అనేది కళ్లెం లేని గుర్రంలాంటిదని అన్నారు. దానిని అదుపు చేయడం కష్టమని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రతిరోజూ బాధపడుతున్నామని తెలిపారు.

# నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం

సాగర జలాల్లోకి యుద్ధ నౌక 'ఆండ్రోత్'



విశాఖపట్నం : తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక 'అండ్రోత్' భారత నౌకాదళంలో చేరింది. విశాఖ నేవల్ డాక్యార్డ్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో రెండో 'యాంటీ-సబ్మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' (%ఊూజె-ూ౫జ%) 'ఆండ్రోత్' జలప్రవేశం చేసింది. నేవీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధర్కర్ ఆధ్వర్యంలో దీన్ని కమిషనింగ్ చేశారు. భారత నౌకాదళం (%×అఎఖుఅ చీఖజఎ%) స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది. కోల్కతాలోని ప్రభుత్వరంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) దీన్ని రూపొందించింది. ఈ శ్రేణిలో ఇది రెండో యుద్ధనౌక. మొదటిది ఐఎన్ఎస్ అర్నాలా. అది జూన్ 18న లాంఛనంగా భారత నౌకాదళంలో చేరింది. లక్షదీవుల్లోని అండ్రోత్ అనే దీవి పేరును రెండో యుద్ధనౌకకు ఖరారు చేశారు.

ఆండ్రోత్ యుద్ధ నౌకలో దేశీయంగా రూపొందించిన 30 ఎంఎం సర్ఫేస్ గన్ ఉంది. లోతు తక్కువగా ఉన్న జలాల్లోని జలాంతర్గాములను వేటాడే 16 అధునాతన నౌకలకు నేవీ ఆర్డర్ పెట్టింది. ఇందులో ఎనిమిదింటిని జీఆర్ఎస్ఈ ఉత్పత్తి చేస్తోంది. తీర ప్రాంతానికి చేరువలోని జలాలపై నిఘా వేసే సామర్థ్యం వీటికి ఉంది. విమానాలతో సమన్వయం చేసుకుంటూ శత్రు జలాంతర్గాములను వేటాడగలవు. అధునాతన పోరాట నిర్వహణ వ్యవస్థలు వీటి సొంతం. ఈ యుద్ధనౌకల్లో తేలికపాటి టోర్పిడోలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్లు ఉన్నాయి.

# మరో దంగల్..

- బిహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- నవంబర్ 22లోపు ముందే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి
- పోలింగ్ తేదీల వివరాలను వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీః బీహార్లో ఎన్నికల బెల్ మోగింది. నవంబర్ 22లోపు ముందే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.. ఈ మేంకు ఎన్నికల సంఘం పోలింగ్ తేదీల వివరాలను సోమవారం వెల్లడించింది. 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.. బిహార్ అసెంబ్లీ 2025 నవంబర్ 22తో ముగుస్తుంది. బిహార్ లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.. 14న కౌంటింగ్ జరుగుతుందని సీఈసీ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ "ఎన్నికల ప్రక్రియను మరింత సులభతం చేస్తున్నాం. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చు. రాష్ట్రంలో 14 లక్షల మంది కొత్త ఓటర్లు వచ్చారు. 90,712 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం.100 శాతం వెబ్కాస్టింగ్ జరగనుంది. మొత్తం 7.43 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 3.92 కోట్లు, స్త్రీలు 3.5 కోట్లు. 243 స్థానాల్లో ఎస్సీ స్థానాలకు 38, ఎస్టీ స్థానాలు 2 సీట్లు కేటాయించాం. వందేళ్లకు పైబడిన ఓటర్లు 14 వేల మంది ఉన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 రకాల సంస్కరణలు తీసుకొస్తున్నాం. ప్రతి పోలింగ్ బూత్లో 1200లకు మించి ఉండరాదు. ఇకనుంచి ఈవీఎంలలో అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయి. ఎలాంటి ఫిర్యాదులకైన ఓటర్లు 1950 నెంబర్కు డయల్ చేయొచ్చుని" పేర్కొన్నారు.

**అభ్యంతరాలు ఉంటే..** బిహార్లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు "ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం" అని తెలిపారు.

ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని



జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగించనున్నారు.

**నవంబర్ 14న కౌంటింగ్ :** ఎస్సీలకు 38, ఎస్టీలకు 2 సీట్లు కేటాయించారు. మొత్తం 90,712 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 100 శాతం వెబ్కాస్టింగ్ నిర్వహించనున్నట్లు జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. శాంతి భద్రతలను కాపాడాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. 14 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 ల మందికి మించకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే.. పోలింగ్ బూత్ బయట మొబైల్ ఫోన్ భద్రపరుచుకునేలా ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు.కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ తర్వాత జరిగే మొదటి రాష్ట్ర ఎన్నికలు ఇవి. ఈ సవరణ 68.5 లక్షల మంది ఓటర్లను తొలగించి, 21.5 లక్షల మంది కొత్తవారిని చేర్చినట్లు సీఈసీ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. పకడ్బంధీ ఏర్పాటు చేశామని.. సోషల్ మీడియా పోస్టులపై గట్టి నిఘా పెట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను మరింత సులభం చేస్తున్నట్లు తెలిపారు.ఓటర్లు ఎలాంటి ఫిర్యాదులైనా 1950 కు ఫోన్ చేసి చెప్పవచ్చుని.. వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 243 అబ్జర్వర్లు నియమించామని.. ఏమైనా ఫిర్యాదులుంటే వారికి కూడా ఇవ్వవచ్చని తెలిపారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ ఇదే..** కాగా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను కూడా ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. ఇప్పటినుంచి హైదరాబాద్లో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది.

**తొలిసారిగా బ్యాలెట్పై అభ్యర్థుల కలర్ ఫోటోలు..** కాగా.. దేశంలోనే తొలిసారిగా బ్యాలెట్పై అభ్యర్థుల కలర్ ఫోటోలను ముద్రించబోతున్నామని తెలిపారు. అభ్యర్థులను సులభంగా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీహార్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు 17 కొత్త కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు

. ఈ చర్యలు రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు.కాగా.. బీహార్ లో ప్రస్తుతం ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది. జేడీయూ అధినేత నితీష్ కుమార్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి (జేడీయూ %-% బీజేపీ), ఇండి కూటమి (కాంగ్రెస్, ఆర్జేడీ) మధ్య తీవ్ర పోటీ ఉండనుంది. ఎంఐఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పోటీలో ఉండనున్నాయి..

# ఎవరెస్ట్ పై మంచు తుపాను

చిక్కుకుపోయిన 1000 మంది



బీజింగ్: ప్రపంచంలోనే అతిపెద్ద పర్వతం ఎవరెస్ట్ పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. దీంతో వేల అడుగుల ఎత్తులో దాదాపు 1000 మంది పర్వతారోహకులు మంచు శిఖరంపై చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు స్థానికులతో కలిసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. టిబెట్లో ఎవరెస్ట్ పర్వతం తూర్పు వాలు వైపు శుక్రవారం సాయంత్రం నుంచి దట్టంగా మంచు కురుస్తోంది. ఆదివారానికి అది మంచు తుపానుగా మారింది. దీంతో దాదాపు 1000 మంది క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 350 మందిని రక్షించి క్యుడాంగ్ అనే చిన్న టౌన్షిప్కు తరలించారు. ఎవరెస్ట్ పైకి వెళ్లే మార్గాల్లో భారీగా మంచు చరియలు పడి దారులు మూసుకుపోయాయి. దీంతో వాటిని తొలగించేందుకు వందలాది మంది స్థానికులు, రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

**విరుచుకుపడిన కొండ చరియలు :** సాధారణంగా ఈ వైపు నుంచే పర్వతారోహకులు, హైకర్లు ఎక్కువగా ఎవరెస్ట్ పైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు చైనాలో సెలవులు కావడంతో ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంది. అదే సమయంలో మంచు తుపాను సంభవించడంతో వీరంతా పర్వతంపై చిక్కుకుపోయారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో హైకర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కొంతమంది హైకర్లు హైపోథెర్మియా బారినపడినట్లు రెస్క్యూ బృందం వెల్లడించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శనివారం నుంచి ఎవరెస్ట్ పైకి వెళ్లేందుకు అనుమతులు నిలిపివేశారు. సాధారణంగా అక్టోబరులో ఈ మంచు పర్వతంపై ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మరోవైపు, నేపాల్లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా ఇప్పటివరకు 52 మంది ప్రాణాలు కోల్పోయారు.

# యుఎస్‌తో సమస్య పరిష్కారం కావాల్సి ఉంది

- కౌటిల్య ఆర్థిక సదస్సు- మీటింగ్లో జైశంకర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అమెరికా ఇటీవల కాలంలో భారత్పై విధించిన సుంకాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మరోసారి స్పందించారు. ఈ సుంకాల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని, అందుకోసం వాషింగ్టన్తో చర్చలు జరుపుతున్నట్లు మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. దిల్లీలో జరిగిన కౌటిల్య ఆర్థిక సదస్సులో పాల్గొన్న ఆయన భారత్- అమెరికా మధ్య పరిణితితో కూడిన బలమైన సంబంధాలు ఉన్నాయని చెప్పారు. అయితే వాణిజ్యం, ఇంధన సహకారం విషయాల్లో ఇబ్బందులు తలెత్తినట్లు తెలిపారు. దాని వల్ల భారత్పై వాషింగ్టన్ విధించిన సుంకాలు అన్యాయమని బహిరంగంగా పేర్కొన్నట్లు జైశంకర్ చెప్పారు. రష్యా నుంచి చమురు దిగుమతుల నేపథ్యంలో అమెరికా రెండోవిడత సుంకాలు విధించిందని, అదే సమయంలో మాస్కోను వ్యతిరేకిస్తున్న దేశాలు కూడా అదేపని చేస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాతో వాణిజ్యం ఒప్పందం చేసుకోవాల్సి ఉందని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు.

'అవును, అమెరికాతో మనకు సమస్యలు ఉన్నాయి. వాణిజ్య చర్చలు ఓ కొలిక్కి రాలేదన్నది నిజం. ఇప్పటివరకు వాణిజ్య ఒప్పందం జరగనందున మనపై సుంకాలు విధించటానికి దారితీసింది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు మనపై విధించిన రెండోవిడత సుంకాలు అన్యాయమని బహిరంగంగా చెప్పాం' అని ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.

**ట్రంప్ సుంకాల దాడి:** ఇటీవల కొంతకాలం నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం భారత్ను లక్ష్యంగా చేసుకున్నారు. భారత్, చైనా దేశాలు చమురు కొనడం వల్లనే రష్యా, ఉక్రెయిన్తో యుద్ధాన్ని కొనసాగించగలుగుతోందని తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. ఎన్నో ప్రాణాలు పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయితే చైనాను ఏమీ చేయలేక, భారత్పై సుంకాల దాడి చేశారని ఆరోపించారు.

తొలుత 25 శాతం మేర ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్, తర్వాత పెనాల్టీగా మరో 25 శాతం సుంకాలు వేశారు. దీనితో భారత్పై ఏకంగా 50 శాతం మేర సుంకాల భారం పడింది. ట్రంప్ అక్కడితో ఆగకుండా రష్యా నుంచి చమురు



కొనుగోలు నిలిపివేయాలని భారత్పై నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. రీసెంట్గా హెచ్ 1బీ వీసాపై సైతం లక్ష డాలర్ల ఫీజు అమలు ఉత్తర్వులపై సంతకం చేశారు.

ఫ్రాన్స్ కొత్త ప్రధాన మంత్రి

# సెబాస్టియన్ లెకోర్ను రాజీనామా

## కొత్త మంత్రివర్గాన్ని నియమించిన కొన్ని గంటలకే రాజీనామా



ఫ్రాన్స్ నూతన ప్రధాన మంత్రి సెబాస్టియన్ లెకోర్ను నెల రోజుల కిందటే ఆ పదవిని చేపట్టిన తర్వాత తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్షుడు మాక్రాన్ సోమవారం ఆయన రాజీనామాను ఆమోదించారు. రాజీనామాకు గల కారణం ఏంటంటే? ఫ్రాన్స్లో రాజకీయ సంక్షోభం ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఫ్రాన్స్ కొత్త ప్రధాన మంత్రి సెబాస్టియన్ లెకోర్ను సోమవారం తన కొత్త మంత్రివర్గాన్ని నియమించిన కొన్ని గంటలకే రాజీనామా చేశారు. తన మిత్రదేశాలు, ప్రత్యర్థుల నుండి తన ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు బెదిరింపులు వస్తున్న నేపథ్యంలో ఆయన పదవి నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ఫ్రెంచ్ ప్రధానమంత్రి రాజీనామా హాట్ టాపిక్ గా మారింది. ఇది ఫ్రాన్స్ రాజకీయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. రాజీనామా వార్త తర్వాత, ఫ్రెంచ్ స్టాక్ మార్కెట్ తీవ్రంగా క్షీణించాయి. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సన్నిహిత మిత్రుడు లెకోర్ను, వివిధ రాజకీయ పార్టీలతో వారాల తరబడి సంప్రదింపులు జరిపిన తర్వాత ఆదివారం తన మంత్రులను నియమించారు. సోమవారం మధ్యాహ్నం మంత్రివర్గం తన మొదటి సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే, ప్రధానమంత్రి అంతకు ముందే తన రాజీనామాను ప్రకటించారు. సోమవారం ఉదయం లెకోర్ను తన రాజీనామాను మాక్రాన్కు సమర్పించడం గమనార్హం. సెబాస్టియన్ లెకోర్ను తన రాజీనామాను రిపబ్లిక్ అధ్యక్షుడికి సమర్పించారని, ఆయన దానిని ఆమోదించారని ఎలిసీ ప్రెస్ ఆఫీస్ పేర్కొంది.

# కటక్‌లో మళ్లీ పేట్రేగిన హింస

- ఒడిశాలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు-
- 8మంది పోలీసులతో సహా 25మంది గాయాలు
- ఇంటర్నెట్ సేవలు బంద్-36 గంటల కర్ఫ్యూ



కటక్ః ఇటీవల దుర్గా మాత నిమజ్జన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణలు జరిగిన తర్వాత ఒడిశాలోని కటక్?లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆదివారం బైక్? ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పోలీసులు, ఓ సంస్థ సభ్యులు మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలో 25మంది గాయపడ్డారు. వారిలో ఎనిమిది మంది పోలీసులు ఉన్నారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, 36 గంటలపాటు కర్ఫ్యూ విధించింది.

శనివారం తెల్లవారుజామున కటక్?లోని దుర్గా బజార్? ప్రాంతంలో నిమజ్జన ఊరేగింపు సమయంలో మొదటిసారిగా హింస చెలరేగింది. అర్ధరాత్రి వేళ పెద్ద శబ్దంతో పాటలు పెట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఊరేగింపులో పాల్గొన్న వారు ప్రతిఘటించడంతో హింస చెలరేగింది. ఈ గందరగోళంలో కటక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖిలారి రిషికేశ్ సహా పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కటక్? నగరంలో ఆంక్షలు విధించారు. ఆ తర్వాత హిందూ పరిషత్ సంస్థ ఆదివారం సాయంత్రం బైక్? ర్యాలీ నిర్వహించడంతో మళ్లీ ఉద్రికత్త పరిస్థితులు తలెత్తాయి.

బైక్? ర్యాలీకి అనుమతి నిరాకరిచడంతో ఈ ఘర్షణలు తలెత్తినట్లు కటక్ పోలీస్ కమిషనర్ సురేశ్ దేవదత్త సింగ్ తెలిపారు. 'ఆదివారం కటక్?లో బైక్? ర్యాలీకి హిందూ పరిషత్ సంస్థ అనుమతి కోరింది. కానీ మతపరమైన ఉద్రికత్తలు తలెత్తే ప్రమాదం కారణంగా అనుమతి ఇవ్వలేదు. అయినా ఆ సంస్థ ర్యాలీకి రావడం వల్ల భద్రతా సిబ్బంది వారికి అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

ఈ క్రమంలోనే ఆ సంస్థ సభ్యులు ఘర్షణలకు దిగారు. పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. అంతేకాకుండా పలు వాహనాలకు నిప్పంటించారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి వారిని చెదరగొట్టారు. ఈ దాడిలో ఎనిమిది మంది పోలీసులతో సహా 25 మంది గాయపడ్డారు. శనివారం దుర్గామాత నిమజ్జన సమయంలో జరిగిన రాళ్ల దాడిలో ఎవరూ మరణించలేదు. నలుగురు గాయపడగా, ముగ్గురిని అదే రోజు డిశ్చార్జ్ చేశారు. ఒకరు మాత్రమే ఇంకా చికిత్స పొందుతున్నారు. ప్రాణాలు కోల్పోయారు అనేవి తప్పుడు వార్తలే. వాటిని వ్యాప్తి చేసే వారిపై చర్య తీసుకుంటాం' అని సురేశ్ దేవదత్త సింగ్ పేర్కొన్నారు.

ఈ ఘర్షణలు కారణంగా 13 ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'ఆదివారం సాయంత్రం ఘర్షలు జరగడం వల్ల ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కూడా గాయపడ్డారు. అందుకే నగరంలో 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. తక్షణమే కర్ఫ్యూ అమలు చేశాం. అవసరమైతే మరో 24 గంటలు పొడిగిస్తాం. ఇప్పటికే పది కంపెనీల పోలీసు బలగాలు మోహరించాం. అదనంగా సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ నుంచి మూడు ప్లాటూన్లు కూడా వచ్చాయి' అని తెలిపారు.

**శాంతి భద్రతలు కాపాడాలని సీఎం విజ్ఞప్తి :** ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, మాజీ సీఎం, బిజేడీ అధినేత నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. కటక్ నగరపు శతాబ్దాల నాటి సంస్కృతిని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'కటక్ వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం. ఇది ఐక్యతకు, మత సామరస్యానికి ప్రసిద్ధి. కొందరి చర్యల కారణంగా ఇటీవల శాంతికి భంగం కలిగింది. పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం ' అని సీఎం ఓ ప్రకటనలో తెలిపారు

# వైద్య రంగంలో ముగ్గురికి నోబెల్ బహుమతి..

న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతి విజేతల పేర్లను సోమవారం ప్రకటించారు. తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. అమెరికాలోని సీటెల్కు చెందిన మేరీ ఇ. బ్రుంకో, శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన ఫ్రెడ్ రామ్స్డెల్, జపాన్కు చెందిన షిమోన్ సకాగుచిలకు ఈ బహుమతి వరించింది. బ్రుంకో.. ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ బయాలజీ విభాగంలో పని చేస్తుండగా, రామ్స్డెల్ సోనోమా బయోథెరప్యూటిక్స్ విభాగంలో పని చేస్తున్నారు. సకాగుచి జపాన్లోని ఒసాకా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు.

"మేరీ ఇ. బ్రూనో, ఫ్రెడ్ రామ్స్డెల్, షిమోన్ సకాగుచి ముగ్గురు రోగనిరోధక వ్యవస్థ ఎలా నియంత్రించబడుతుందో పరిశోధించారు. ఈ పరిశోధనలో వారి ఆవిష్కరణల ఫలితంగా ఈ ముగ్గురినీ నోబెల్ బహుమతి వరించింది. వారి ఆవిష్కరణలు కొత్త పరిశోధనా రంగానికి పునాది వేయడంతో పాటు, క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి రోగాలకు కొత్త చికిత్సల అభివృద్ధికి ప్రేరణనిచ్చాయి" అని నోబెల్ కమిటీ పేర్కొంది.

ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి




ఆయన వీలునామా ప్రకారం.. "గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి" బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.



"మీరు చేయగలిగే అతిపెద్ద సాహసం మీ కలల జీవితాన్ని గడపడం."
- ఓప్రా విన్ఫ్రే



"నేర్చుకోవడం ఎప్పుడూ మనస్సు అలసిపోదు."
- లియోనార్డో డా విన్సీ



"దుఃఖించకండి మీరు కోల్పోయిన ఏదైనా కొత్త రూపంలో వస్తుంది."
- రూమీ

# బీసీలు భరతమాత బిడ్డలే

● రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసమే మా పోరాటం ● రిజర్వేషన్లు వ్యతిరేకించడం సరియైంది కాదు ● అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు మేము వ్యతిరేకించలేదు ● దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..అన్ని రంగాల్లో అట్టుడుగునే ● 42 శాతం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..సుప్రీంకోర్టులో వేసిన కేసు డిస్మిస్ హర్షనీయం ● జర్వేషన్లను వ్యతిరేకిస్తూ మాధవరెడ్డి వేసిన కేసును ఛాలెంజ్ చేసిన ● హైకోర్టులో ఇంప్లీట్ కేసు దాఖలు.. ఈనెల 8న విచారణ ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : బీసీలు భరతమాత బిడ్డలే అని, రాజ్యాంగబద్ధమైన హక్కల కోసమే మా పోరాటం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..ఏ ఒక్క రంగంలో కూడా న్యాయం జరుగలేదని, ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్లో బీసీల కోర్ కమిటీ సమావేశం జరిగింది. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేతలు కోలా జనార్ధన్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో గోపాల్ రెడ్డి వేసిన కేసును కొట్టివేసిందనీ.... హైకోర్టులో కేసు ఉండగా ఎలా వేసారని ప్రశ్నించిందన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కేసులు వేసి తోటి సోదరులైన బీసీలను అవమాన పరచరాదని కృష్ణయ్య కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ మాధవరెడ్డి వేసిన కేసును ఛాలెంజ్ చేస్తూ ఆర్. కృష్ణయ్య హైకోర్టులో ఇంప్లీట్ కేసు వేశారు. ఈ కేసు ఈనెల 8న విచారణ రానుంది. ప్రముఖ న్యాయవాది మాజీ అడ్వకేట్ జనరల్ ప్రసాద్ వాదించమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంపు జీవో నెంబర్ 9 కు బలమైన ఆధారాలు ఉన్నాయని... ఇంతవరకు వచ్చిన జివో లకు దీనికి చాలా తేడా ఉందన్నారు. రాజ్యాంగపరంగా, చట్టపరంగా, న్యాయపరంగా బలమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. గతంలో 1990లో మండల కమిషన్ ఉద్యమం సందర్భంగా రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారికి ఏ గతి పట్టిందో ఒకసారి చరిత్ర చూసుకోవాలి. రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని తరిమి తరిమి కొట్టారు. గ్రామాలలో కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని తరిమి తరిమి గ్రామాల నుంచి వెళ్ళగొట్టారు. అనవసరంగా రిజర్వేషన్లను వ్యతిరేకించి గ్రామాలలో శాంతియుత వాతావరణం చెడగొట్టొద్దన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ద, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ... అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పు లలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తి సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50 శాతం సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50 శాతం సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగా వుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. ముఖ్యంగా అగ్రకులాల సోదరులు కొందరు రిజర్వేషన్ వ్యతిరేకులు దీనిని పాజిటివ్ గా ఆలోచించి మద్దతు ఇవ్వాలి. ఇది ప్రజాస్వామ్య దేశం. ఏ సామాజిక వర్గానికి వారి, వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో వాటా ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వాటా ఉంది. కానీ బీసీలకు ఇంతకాలం లేదు. ఇప్పుడు బీసీల జనాభా 56 శాతం ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు.. జనాభా కంటే తక్కువ ఇచ్చారు. అగ్రకులాల జనాభా 6 శాతం యుంటే 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. జనాభాకు మించి రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిని కూడా ఓర్వక పోతే సహించేది లేదని హెచ్చరించారు. అగ్రకులాలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలు వ్యతిరేకించలేదు. అందుకోసం బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించడం సరికాదని కృష్ణయ్య కోరారు.

## జస్టిస్ గవాయిపై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి ఘటనను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. ఇది క్షణికావేశంలో జరిగిన దాడి కాదని, పథకం ప్రకారం కుట్రపూరితంగా చేసిన దాడి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.సుప్రీంకోర్టు భారత రాజ్యాంగానికి కస్టోడియన్ అని, దాని ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే రాజ్యాంగంపై దాడి చేసినట్టే అని ఆమె పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, దానిపై దాడి చేయడం భారత ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీతక్క డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం మన అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను ప్రసాదించిందని, ఆ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆమె పిలుపునిచారు.

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు

## మరో ఇద్దరు కొత్త సభ్యులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా కొత్తగా నియమితులైన సి.చంద్రకాంత్ రెడ్డి , విశ్వ ప్రసాద్ ఐపీఎస్ లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం ఐఎఎస్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్, ప్రొఫెసర్ యాదయ్య, పలవాయి రజనీ కుమారి, ప్రొఫెసర్ .లక్ష్మీకాంత్ రాథోడ్ , కార్యదర్శి డాక్టర్ ప్రియాంక అలా సమక్షంలో సి.చంద్రకాంత్ రెడ్డి , విశ్వ ప్రసాద్ లు ఈ మేరకు పదవీ ప్రమాణం చేశారు. అనంతరం వారికి చైర్మన్, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

### ఇంకెంత కాలం దోపిడీ

# బీసీల నోటికాడ బువ్వ లాక్కోవడం న్యాయమేనా..?

● తీర్పులు రాకముందే కుట్రలు చేస్తున్నారు ● బీసీ లకు రిజర్వేషన్లను అడ్డుకుంటున్న ఆధిపత్య కులాలు ● బీసీలకు న్యాయం జరిగేంత వరకు నిరంతరం పోరాటం చేస్తాం ● బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు ఇంటలెక్చువల్ ఫోరం పనిచేస్తుంది ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తరతరాలుగా బీసీల ఎదుగుదలను బీసీల రిజర్వేషన్లు సహించని ఆధిపత్య కులాలు బీసీల నోటికాడ బుక్కలు లాక్కుంటున్నారని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు, బి బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆవేదన వ్యక్తం చేశారు .సోమవారం నాడు బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించ వద్దంటూ గోరేటి వెంకటేష్, వి మాధవరెడ్డి హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ నంబర్ 30218/2025 పై టి టి.చిరంజీవులు బాలరాజు గౌడ్ ఇంప్లైడ్ అయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్సు ఫోరం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు రిజర్వేషన్లను అందకుండా అగ్రకులాలు అనేక రకాలుగా కుట్రలు కుతంత్రాలు చేసే అడ్డుకుంటున్నాయని టీ చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బీసీలకు ప్రభుత్వము 42% రిజర్వేషన్లు కల్పించడానికి ఓర్వలేక కోర్టులను ఆశ్రయించి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆక్రోశం వ్యక్తం చేశారు .హైకోర్టులో రిట్ పిటిషన్ పై సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ ద్వారా టీ చిరంజీవులు మరియు బి బాలరాజు గౌడ్ తరఫున ఇంప్లైడ్ అయ్యినట్లు వారు విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు.గతంలో 34 శాతం రిజర్వేషన్లను కూడా అడ్డుకునేందుకు అగ్ర కులాలు కుట్రలు చేశాయని అన్నారు. 2011 సంవత్సరంలో రిట్ పిటిషన్ నెంబర్ 16560/ 2011 ద్వారా టి వెంకట్ రమణారెడ్డి, రిట్ పిటిషన్ నెంబర్ 16473 /2011 ద్వారా ఎం వెంకటరెడ్డి 31964/20 11 ద్వారా జి చంద్రశేఖర్ రెడ్డి34% బీసీ రిజర్వేషన్లను హైకోర్టులో కేసులు వేసి వేసి కొట్టేయించారని తెలిపారు. దీనిపై అప్పటి ప్రముఖ బీసీ ఉద్యమ నేత పి. వినయ్ కుమార్ సుప్రీంకోర్టు కెళ్ళి 34 శాతం రిజర్వేషన్లు తెచ్చాడని గుర్తు చేశారు .
2018 వ సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకువచ్చిన 396 జీవోను తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపు సత్యనారాయణ రెడ్డి. రిట్ పిటిషన్ 21725/ 2018 వి స్వప్న రెడ్డి పిటిషన్ నెంబర్ 21902 /2018 ద్వారా 34 శాతం రిజర్వేషన్లు కొట్టేయించి తగ్గించారని ప్రకటన లో వివరించారు.
గతంలో హైకోర్టుల ద్వారా జీవోలు కొట్టేయించిన అగ్రకులాలు ప్రస్తుతం హైకోర్టులలో కేసు లు విచారణకు రాకముందే, జడ్జిమెంట్లు రాకముందే ఓర్వలేని తనంతో వంగ గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టు ను ఆశ్రయించి బీసీలను రాజకీయ రంగంలో అణిచివేసే దుర్బుద్ధితో ఈ కుట్రలకు తెరతీసారని అన్నారు.
ప్రస్తుతం బీసీలు ఎంతో కొంత చైతన్యవంతమయ్యారని ఇప్పుడు కోర్టులలో తిప్పికొడతామని భవిష్యత్తులో ఓట్ల ద్వారా కూడా తగిన గుణపాఠం అగ్రకులాలకు చెప్తామని వారు హెచ్చరించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో చైర్మన్ టి.చిరంజీవులు తోపాటు బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు కె.వి గౌడ్ ,డా. అవ్వారు వేణు కుమార్ ,చెన్నా శ్రీకాంత్ ,వేముల కొండల గౌడ్,భైరి శేఖర్,లింగేష్ యాదవ్,బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు దుర్గయ్య గౌడ్ ,అయిలి వెంకన్న గౌడ్ ,నగేష్ తదితరులు ఉన్నారు .

## తెలంగాణ జాగృతిలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చేరిక

### రాజేశ్ నాయక్‌కు కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఉద్యమకారుడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నంగవత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమంలో కలిసి పని చేసిన రాజేశ్ నాయక్ జాగృతిలో చేరడం ఆనందంగా ఉందని.. ఉద్యమకారులమంతా కలిసి సామాజిక తెలంగాణ సాధనకు పాటుపడదామని కవిత పిలుపునిచ్చారు రాజేశ్ నాయక్ స్పందిస్తూ.. కవిత అక్క పిలపు మేరకు తెలంగాణ జాగృతిలో చేరానని చెప్పారు.. తెలంగాణ ఉద్యమకారుల పునరేకీకరణ జరగాలని అక్క పిలుపునివ్వడంతో జాగృతిలో చేరాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లకు గురై ఆస్తులు అమ్ముకొని ఉద్యమంలో పని చేశానని.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదన్నారు.. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలను ప్రోత్సహిస్తుండటంతోనే బీఆర్ఎస్ ను వీడి తెలంగాణ జాగృతిలో చేరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు ఇస్మాయిల్, సంపత్ గౌడ్, కోళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్‌లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

● జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం ● ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదాం
● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం, కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ రోజు తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి, అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ హాస్పిటల్‌లో

## ఆర్థోపెడిక్ బర్న్స్ పునరుద్ధరణ

### ప్రారంభించిన పలువురు ప్రముఖులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గాంధీ హాస్పిటల్‌లో పునరుద్ధరించబడిన ఆర్థోపెడిక్ బర్న్స్ ఆపరేషన్ థియేటర్లను సోమవారం నాడు ప్రారంభించింది. అర్పాన్ మరియు రోగి సహాయత ట్రస్ట్ నాయకత్వం లో వీటిని పునరుద్ధరించారు. ఇందులో ఖీవ్రాజ్ సురానా ఫ్యామిలీ, ఎస్పీఎం గ్రూప్, ఎస్వీఎస్ రెఫ్కాంప్ ప్రైవేట్ లిమిటెడ్ లు సహకారం అందించడం ద్వారా ఆర్థోపెడిక్స్ మరియు బర్న్స్ కేర్లో కీలకమైన విద్యుత్ నవీకరణలు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో కొత్తగా పునరుద్ధరించిన ఆపరేషన్ థియేటర్ల ప్రారంభోత్సవంలో అర్పాన్ మరియు రోగి సహాయత ట్రస్టుకు చెందిన ప్రేమల్ పరేఖ్, దేవేందర్ మెహతా, విమల బద్రుకా, అనిత పరేఖ్, కేతన్ పరేఖ్ ఇతరులు వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రి 170 ఏళ్ల నాటి సంస్థ , భారతదేశంలోని అత్యంత పురాతనమైన మరియు అత్యంత ప్రభుత్వ ఆసుపత్రులలో ఒకటైన గాంధీ హాస్పిటల్ కొత్తగా పునరుద్ధరించబడిన ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్ బర్న్స్ ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ థియేటర్ను వార్డ్లో ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఇది అధునాతన, రోగి-కేంద్రీకృత సంరక్షణ వారసత్వాన్ని మరింత బలోపేతం చేసింది. సామాజికంగా సమ్మిళిత వాతావరణాన్ని సృష్టించాలనే ఉమ్మడి దృష్టితో స్నేహితుల బృందం స్థాపించిన హైదరాబాద్కు చెందిన ఎన్జీఓ అర్పాన్ ఈ చొరవకు నాయకత్వం వహించిందన్నారు. తన ప్రధాన ప్రాజెక్ట్ అప్లిఫ్ట్ ద్వారా, అర్పాన్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ను పునరుద్ధరించింది, 750 మందికి పైగా నిరుపేద బాలికలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చింది మరియు కవాడిగూడ మరియు బన్సీలాల్పేట్ శ్మశానవాటికలను కూడా పునరుద్ధరించింది, సమాజాలకు గౌరవం, పరిశుభ్రత ప్రాప్యతను నిర్ధారిస్తుంది. దీనితో పాటు, అర్పాన్ స్కిల్ ఇండియా, విద్య, మహిళా సాధికారత, పర్యావరణం మరియు ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో పని చేస్తూనే ఉంది. గాంధీ హాస్పిటల్లో అర్పాన్తో భాగస్వామిగా ఉన్న రోగి సహాయత ట్రస్ట్, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక సంక్షేమం మరియు అత్యవసర సహాయ కార్యక్రమాలలో సేవలకు దారితీసిందని, వేలాది మంది రోగులకు సరసమైన సంరక్షణ అందించడానికి ఆసుపత్రులకు మద్దతు ఇస్తుందని కూడా ఆయన అన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025కు అద్భుత స్పందన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ – 2025" పోటీకి యువత నుండి అపూర్వమైన స్పందన లభించింది. ఈ పోటీకి 500కి పైగా షార్ట్ ఫిల్మ్, సాంగ్స్ సబ్మిషన్లు వచ్చాయి. రాష్ట్రంలోని యువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చూపించారు. ఈ పోటీలో భాగంగా ఫిలిం మేకర్స్ తెలంగాణలోని ప్రజాపాలనపై సామాజిక అవగాహన కలిగించే షార్ట్ ఫిల్మ్ లతోపాటు, తెలంగాణ చరిత్ర, సాంస్కృతిక వారసత్వంను, బతుకమ్మ పండుగను ప్రతిబింబించేలా వీడియో సాంగ్స్ రూపొందించి పోటీకి పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారు మాట్లాడుతూ "తెలంగాణ యంగ్ ఫిలిం మేకర్స్ లో సృజనాత్మకతను వెలికితీయడం, రాష్ట్ర సాంస్కృతిక గర్వకారణమైన బతుకమ్మ పండుగను ప్రపంచానికి పరిచయం చేయడం మా ముఖ్య ఉద్దేశ్యమని" అన్నారు. "ప్రజాపాలన, తెలంగాణ చరిత్ర, బతుకమ్మ చరిత్ర వంటి అంశాలపై వచ్చిన వీడియోలు చూసి ఎంతో ఆనందించామని" పేర్కొన్నారు. ఎఫ్.డి.సి. ఎండీ సి.హెచ్. ప్రియాంక గారు మాట్లాడుతూ... "తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, తెలంగాణ ఆత్మను సినిమాల రూపంలో ప్రతిబింబించిన యువ కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ప్రముఖుల సమక్షంలో బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామని" పేర్కొన్నారు.

# ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభం

● ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
● పాల్గొన్న ఎమ్మెల్యే దానం , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్ విజయారెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఎర్ర మంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, స్థానిక కార్పొరేటర్ విజయారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 8కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించామన్నారు. త్వరలో డిజిటల్ క్లాస్ లతో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ పాఠశాల తెలుగు రాష్ట్రాల్లో కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్ గా నిలవనుందన్నారు. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్,జిల్లా కలెక్టర్ హరిచందన,ఆర్ అండ్ బి అధికారులు,నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు.. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు. అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## చింతల్‌లో చదరపు గజం భూమి రూ. 1.14 లక్షలు

● హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు భూములు ● రూ.44.24 కోట్ల మేరకు హౌసింగ్ బోర్డుకు భారీ ఆదాయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో మరోసారి రికార్డు స్థాయి ధరలకు కొనుగోలు చేశారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్ లోని నివాస భూముల విక్రయాల నిమిత్తం సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర రూ.1,14,000 (లక్షా పధ్నాలుగు వేలు) పలికింది. 513 గజాల విస్తీర్ణంలోని హెచ్ ఐజి ఓపెన్ ప్లాట్ కు ఆఫ్ సెట్ ప్రైజ్ గా రూ.80 వేలు నిర్ధారించగా బహిరంగ వేలంలో చ.గజం రూ. 1.14 లక్షలకు కొనుగోలు చేసినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. హెచ్ ఐ జి లోనే మరో 389 చ.గజాల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్ ను చదరపు గజానికి లక్ష రూపాయల ధర పలికిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్ల విక్రయానికి బహిరంగ వేలం వేయగా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.44.24 కోట్ల మేర ఆదాయం వచ్చింది. 27 మంది బిడ్డర్లు పాల్గొన్న ఈ వేలం పాటలో చదరపు గజానికి సగటున రూ.91,947 ధరకు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు.కెబిహెచ్ బి , గచ్చిబౌలి పరిసరాల్లోని భూములకే అధిక ధరలు పలుకుతున్న నేపథ్యంలో చింతల్ ప్రాంతంలో కూడా చదరపు గజం ధర లక్ష రూపాయలు దాటడం విశేషం. నగరంలోని అన్ని ప్రాంతాల్లో నివాస భూములకు మంచి డిమాండ్ ఉందనడానికి ఇది నిదర్శనమని అంటున్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి హేయం

● న్యాయవ్యవస్థను బెదిరించేందుకే ఈ దాడి ● సీపీఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సాక్షిత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్పై నిండు కోర్టులో ఒక న్యాయవాది దాడికి చేసే ప్రయత్నం అత్యంత దిగ్భ్రాంతికరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇది కేవలం గవాయ్పై జరిగిన దాడి మాత్రం కాదని, భారత సర్వోన్నత న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావించాలని ఆయన వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం పేరిట ప్రధాన న్యాయమూర్తిపై బూటు వేసిరివేసే ప్రయత్నం న్యాయవ్యవస్థ తమకు అనుకూలంగా వ్యవహరించాలనే బెదిరింపు దోరణి, అరాచకత్వానికి నిదర్శనమని ఆయన తెలిపారు. కేవలం న్యాయవాది చేసిన దాడిగానే చూడవద్దని గత కొన్నెల్లగా దేశంలో మత, మితవాద శక్తుల ఆధిపత్య వైఖరి చివరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి తీయడం ప్రజాస్వామ్య విలువలకు పరాకాష్ట అని అనారు. ఈ దాడిపై లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకొని న్యాయవ్యవస్థ స్వతంత్రను, దేశ లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవశ్యకత ఉన్నదన్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
7 అక్టోబర్ 2025
8
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# 'సీతా పయనం'
## యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా



మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్, నిరంజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రల్లో కనిపించనున్నారు. ధ్రువ సర్జా బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆయన ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ధ్రువ సర్జాని యాక్షన్ హల్క్ ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డిఓపి జి బాలమురుగన్, ఎడిటర్ అయూబ్ ఖాన్, డైలాగ్స్ సాయి మాధవ్ బుర్రా.

## కార్తీక్ యాక్షన్-ప్యాక్డ్ టీజర్

హీరో నాగశౌర్య కంప్లీట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్ బాయ్ కార్తీక్‌లో పవర్ ఫుల్ పాత్రలో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆయన బర్త్ డే సందర్భంగా విడుదలైన అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్ తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశారు. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేష్) దర్శకత్వంలో శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. మేకర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ నాగశౌర్యను రగ్గడ్, ఇంటెన్స్ స్టైలిష్ న్యూ అవతార్‌లో ప్రజెంట్ చేస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, హై-ఆక్టేన్ మూమెం ట్స్‌తో మాస్ పాత్రలో పరిచయం చేస్తోంది. ఈ టీజర్‌లో శౌర్యతో పాటు విధి, సముద్రఖని, నరేష్ వికె, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రంలో ఇంటెన్స్ డ్రామా, హ్యూమరస్ కామెడీ కలగలిసి ఉన్నాయి. నాగ శౌర్య స్క్రీన్ ప్రెజెన్స్, షార్ప్ డైలాగ్ డెలివరీ, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అదిరిపోయింది. వెన్నెల కిషోర్ క్యారెక్టర్ మంచి హ్యూమర్ ని ప్రామిస్ చేస్తోంది. దర్శకుడు రామ్ దేసినా అద్భుతమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను అందించారు. రసూల్ ఎల్లోర్ డైనమిక్ సినిమాటోగ్రఫీ బ్రిలియంట్‌గా వుంది. హారిస్ జయరాజ్ ఎనర్జిటిక్ మ్యూజిక్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. బ్యాడ్ బాయ్ కార్తీక్ త్వరలో బిగ్ స్క్రీన్స్ లోకి రానుంది.



# "రాజా సాబ్" ట్రైలర్ కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్



రెబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా మూవీ "రాజా సాబ్" ట్రైలర్ రీసెంట్ గా రిలీజై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సినిమా మీద అప్పటికే స్కై రేంజ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉండగా..ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ట్రైలర్ లో రెండు డిఫరెంట్ షేడ్స్ లో ప్రభాస్ కనిపించిన తీరు రెబల్ ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. టెర్రిఫిక్ రాజా సాబ్ క్యారెక్టర్ తో పాటు వింటేజ్ లుక్ లో ప్రభాస్ వెర్సటైల్ గా కనిపించి ఆకట్టుకున్నారు. రాజా సాబ్ ట్రైలర్ లో కనిపించిన వరల్డ్ క్లాస్ మేకింగ్ క్వాలిటీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ స్టాండర్డ్స్ ను చూపించింది. దర్శకుడు మారుతి ప్రభాస్‌తో వన్స్ ఇన్ ఎ లైఫ్ టైమ్ అనిపించే సినిమా రూపొందించినట్లు రాజా సాబ్ ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. తనకు ఇష్టమైన రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ లో తన ఫేవరేట్ హీరో ప్రభాస్‌ను మారుతి వెర్సటైల్‌గా చూపించారు. తమన్ బీజీఎంలోని వేరియేషన్స్ రాజా సాబ్ ట్రైలర్ కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. ముగ్గురు హీరోయిన్స్ మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ రాజా సాబ్ కు కావాల్సినంత గ్లామర్ ను యాడ్ చేస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న థియేటర్స్‌లోకి రాబోతున్న రాజాసాబ్ కోసం టాలీవుడ్ బాక్సాఫీస్ ఎదురు చూస్తోంది. ప్రేక్షకులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ రాజా సాబ్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు రాజా సాబ్ ను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు వెయిట్ చేస్తున్నారు.

# డిసెంబర్ 25న వరల్డ్ వైడ్‌గా ఛాంపియన్

యంగ్ హీరో రోషన్ తన లేటెస్ట్ ఫిల్మ్ ఛాంపియన్‌తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనందిఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఛాంపియన్ ఫస్ట్ లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా సాగుతుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. "చాంపియన్" డిసెంబర్ 25న, క్రిస్మస్ సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. పండుగ సీజన్, న్యూ ఇయర్ హాలిడేలలో వస్తున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ బిగ్ బూస్ట్ ఇవ్వనుంది. రిలీజ్ పోస్టర్‌లో రోషన్ లాంగ్ డార్క్ ఓవర్ కోట్, బెల్టెడ్ వెయిస్ట్‌తో క్లాసీ లుక్‌లో ఎయిర్ క్రాఫ్ట్ నుంచి బయటకు అడుగుపెడుతూ హీరోయిక్ ఎంట్రీ ఇవ్వడం అదిరి పోయింది. ఈ సినిమాలో రోషన్ ఇప్పటివరకు చేయని విభిన్న పాత్రలో కనిపించబోతున్నాడు. పాత్రకు సరిపోయేలా ఆయన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ గా ఆర్. మధీ, మిక్కీ జే మేయర్ మ్యూజిక్, ఆర్ట్ డైరెక్షన్‌కి తోట తరణి వంటి పెద్ద టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. షూటింగ్ పూర్తి కాగానే సినిమా టీమ్ మ్యాసీవ్ ప్రమోషన్లతో ప్రేక్షకుల్లో మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేయడానికి రెడీ అవుతున్నారు.



# డిఫరెంట్ సైకో మైథలాజికల్ థ్రిల్లర్ 'అరి' ట్రైలర్

ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్ వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి. శేషరెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. సైకలాజికల్, మైథలాజికల్ ఎలిమెంట్స్ కలిసి ఓ డిఫరెంట్ థ్రిల్లర్ మూవీగా 'అరి' ఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఒక లైబ్రరీ, అక్కడ రివీల్ అయ్యే ఏడు జీవితాలను ఆసక్తికరంగా ట్రైలర్ లో చూపించారు. 'అరి' సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – ' భూలోకంలో జన్మించా లని శ్రీకృష్ణుడు సంకల్పించగానే ఆ విషయం స్వర్గ లోకంలో తెలిసి ఆరుగురు దేవతలు తమనూ భూలోకం తీసుకెళ్లమని శ్రీకృష్ణుడిని వేడుకున్నారు, అవే అరిషడ్వర్గాలు – కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు..' అనే డైలాగ్ తో 'అరి' సినిమా ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక్కడ అందరి కోర్కెలు తీర్చబడును అని ఓ యూనివర్సిటీ లైబ్రరీ నుంచి వెలువడిన ప్రకటన చూసి సినిమాలోని ప్రధాన పాత్రధారులు వచ్చి తమ కోర్కెలు చెబుతుంటారు. ఈ ప్రపంచంలో మనషులందరిలో ఉండే అరిషడ్వర్గాలకు వారి కోర్కెలు ప్రతీకలుగా కనిపిస్తాయి.



# 'డ్యూడ్' నుంచి హై-ఎనర్జీ ఫన్ ట్రాక్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు'అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా విడుదలైన బూమ్ బూమ్, బాగుండు పో సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మ్యూజిక్ ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'సింగారి' సాంగ్ ని రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ స్వరపరచి పాడారు. ఎనర్జిటిక్ బీట్స్, క్యాచి లిరిక్స్, యూత్ ఎనర్జీ ఈ సాంగ్‌ని ఒక ఫన్ ప్యాకేజ్‌లా మార్చేశాయి. రామజోగయ్య శాస్త్రి రాసిన ఆకట్టుకునే లిరిక్స్ సాంగ్‌కి అదనపు ఉత్సాహం తీసుకొచ్చింది. ఫన్ ఫుల్ గా వినిపించే ఈ ట్రాక్ అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రదీప్ అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో సాగే సన్నివేశాలు పాటకు మరింత మజాను తెచ్చాయి. సాయి అభ్యంకర్ తన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్ మ్యూజిక్‌తోనే మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశాడు. ఇప్పటికే అన్ని భాషల యువతరంలో సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి, ఎడిటర్ భరత్ విక్రమన్, ప్రొడక్షన్ డిజైనర్ లతా నాయుడు. డ్యూడ్ అక్టోబర్ 17న దీపావళి సందర్భంగా, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# శశివదనే సర్ ప్రైజ్ క్లైమాక్స్

'రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ శనివారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ .. 'నాకు మూడేళ్ల క్రితం తేజ గారు ఈ కథ గురించి చెప్పారు. సాయి చెప్పిన కథ మొదట్లో నాకు నచ్చలేదు. ఆయనేం చెబుతున్నాడో కూడా అర్థం కాలేదు. కథగా అయితే అర్థం కాలేదు కానీ ఆయన చెప్పిన సీన్లు నచ్చాయి. ఆయన తీసిన షార్ట్ ఫిల్మ్స్ కూడా చూశాను. ఇందులో ఆయన రాసుకున్నట్టుగా ఫాదర్ అండ్ సన్ ఎమోషనల్ సీన్స్ ఇంత వరకు తెలుగులో రాలేదు. శ్రీమాన్ గారు చేసిన పాత్ర అందరికీ గుర్తుండిపోతుంది. సినిమా చాలా బాగా వచ్చింది. గోదావరి జిల్లాల్ని అద్భుతంగా చూపించిన సాయికుమార్ పనితనం గురించి అందరూ చెప్పుకుంటారు. గౌరీ గ క్యాస్ట్యూమ్స్, శర్వా మ్యూజిక్, అనుదీప్ ఆర్ఆర్ అన్నీ అద్భుతంగా కుదిరాయి. కోమలి గారు అద్భుతమైన నటి. తేజకి, అభిలాష్‌కి మంచి సక్సెస్ రావాలి. సాయికి డైరెక్టర్‌గా మంచి పేరు రావాలి. కెమెరామెన్ సాయికి ఆల్రెడీ ప్రశంసలు వస్తున్నాయి. అశ్లీలతకు తావు లేకుండా నిజాయితీగా ఓ మంచి సినిమాను చేశాం. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆనందంతో బయటకు వస్తారు. ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు అని మాత్రం చెప్పగలను. అక్టోబర్ 10న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.



# ట్రాన్ ఆరెస్ 'సరైన సమయంలో' వస్తుంది

డిస్నీ రాబోయే సై-ఫై చిత్రం ట్రాన్: ఆరెస్ ఈ వారంలో థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. దీని ప్రధాన థీమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కావడంతో, లీడ్ యాక్టర్ జారెడ్ లెటో ఈ చిత్రం 'సరైన సమయంలో' వస్తుందని నమ్ముతున్నారు. లండన్ ప్రీమియర్ సమయంలో జారెడ్ డిజిటల్ స్పైతో మాట్లాడుతూ... "ఒక విధంగా చూస్తే, ఎఐ ఒక పెద్ద సంభాషణగా మారిన సరైన సమయంలో వస్తుంది. మేము ఈ సినిమా పై 9-10 సంవత్సరాల క్రితం పని చేయడం మొదలుపెట్టాము. అప్పుడు ఎఐ గురించి ఎవరూ మాట్లాడేవారు కాదు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ దాని గురించి మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరూ దాన్ని ఉపయోగిస్తున్నారు. వారు తెలిసినా లేదా తెలియకపోయినా, అది మన జీవితాల్లో ఏదో ఒక రూపంలో భాగమైపోయింది. కాబట్టి ఈ సినిమా ఈ సమయంలో వస్తుండటం ఆసక్తికరంగా ఉందని నేను భావిస్తున్నాను." అని చెప్పారు. జారెడ్ దాదాపు ఒక దశాబ్దం పాటు ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్నవారు. అతని కో-స్టార్ జోడీ టర్నర్-స్మిత్ ఈ చిత్రం AI ఎథిక్స్ అన్వేషణ ప్రొడక్షన్ సమయంలో మరింత సమయోచితంగా మారిందని పేర్కొన్నారు. జోడీ మాట్లాడుతూ... "మేము దీన్ని ఒకటిన్నర సంవత్సరాల క్రితం షూట్ చేశాము. దీన్ని ఒక విధంగా ముందుగా చూసేలా చేశారు" అని వివరించారు. "సినిమా మొదట్లో ఉన్నప్పుడు మేము ఎఐ సంభాషణలో లేము. అంటే, జారెడ్ దాదాపు ఒక దశాబ్దం పాటు ఈ బౌల్డర్‌ను కొండ మీదకు నెట్టుతున్నాడు. కానీ వారు ఈ సినిమాను ప్రస్తుతం మరియు సంబంధితంగా ఉన్న సంభాషణలోఉంచడంలో విజయవంతమయ్యారు. అది నిజంగా అద్భుతం" అన్నారు. జోడీ మరింత చెప్పుతూ... "ప్రపంచ స్థితిలో ఎఐకి, మాకు ఏ జవాబులు లేవు. కానీ మేము ప్రశ్నలో జీవిస్తున్నాము. మేము ప్రజలను మాతో పాటు ఎథిక్స్ గురించి, ఎఐని మానవ-కేంద్రీకృతంగా ఎలా ఉంచాలి అనే ప్రశ్నలో ఉండమని అడుగుతున్నాము." ఆమె "అది అంతా డూమ్, గ్లూమ్ కావాల్సిన అవస రం లేదు" అని చెప్పారు. మానవులు ఎఐని "ప్రపంచాన్ని మంచిగా మార్చడానికి ఉపయోగించగలిగితే" అన్నారు..



# డార్క్ అండ్ సస్పెన్స్ ఫుల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్'

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన హీరో విష్ణు విశాల్, విష్ణు విశాల్ స్టూడియోస్, శుభ్ర & ఆర్యన్ రమేష్‌లతో కలిసి నిర్మించిన 'ఆర్యన్' అనే గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. మేకర్స్ ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆర్యన్ చిత్రం అక్టోబర్ 31న విడుదల కానుంది. హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదల చేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ ఎఫ్ఐఆర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సం గీతం, శాన్ లోకేష్ ఎడిటర్. ట్రైలర్, ఆడియో లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు. నిర్మాత అహితేజ మాట్లాడుతూ .. "శశి వదనే' కోసం మేం ఎంత కష్టపడ్డా కూడా ఆడియెన్స్‌కి మంచి అనుభూతిని ఇవ్వాలని నిర్ణయించుకు న్నాం. మాకు ముందు నుంచీ కూడా మీడియా ఫుల్ సపోర్ట్ ఇచ్చింది. ఈ మూవీ ఏ ఒక్కరినీ కూడా నిరాశపర్చదు. నాకు అంతగా అనుభవం లేకపోవడంతోనే రిలీజ్‌లో జాప్యం కలిగింది. కంటెంట్ మీద మా అందరికీ నమ్మకం ఉంది. సినిమా పూర్తి కాకముందే అన్ని రైట్స్ అమ్ముడుపోయాయి. నన్ను నమ్మిన డిస్ట్రిబ్యూటర్లందరికీ ధన్యవాదాలు. మా మూవీ ట్రైలర్ అందరికీ నచ్చింది. 'శశివదనే' లాంటి క్లైమాక్స్‌ను నాకు తెలిసినంత వరకు అయితే తెలుగులో ఇంత వరకు చూడలేదు అని అన్నారు.



# రాజు గారి గది 4: "శ్రీచక్రం"తో ఫస్ట్ గ్లింప్స్

మిరాయ్ భారీ విజయం తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరో సినిమాటిక్ స్పెక్టికల్ రాజు గారి గది 4: "శ్రీచక్రం"తో రెడీ అవుతోంది. రాజు గారి గదిని కల్ట్ హారర్-కామెడీ ఫ్రాంచైజీగా మార్చిన విజనరీ ఫిల్మ్ మేకర్ ఓంకార్ దర్శకత్వం వహి స్తున్న ఈ నాల్గవ భాగం ఈ సిరీస్‌ను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ల నుంది. దసరా శుభ సంద ర్భంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసింది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఎర్రటి చీరలో ఒక మహిళ, ఉగ్ర మైన, దైవిక కాళిని గుర్తు చేసే దేవత విగ్రహం ముందు ఎగురుతోంది. ఈ అద్భుతమైన ఇమేజరీ పవిత్ర మైన, అతీంద్రియాల మధ్య సాగే చిత్రానికి టోన్ సెట్ చేస్తుంది. "ఎ డివైన్ హర్రర్ బిగిన్స్" అనే పవర్ ఫుల్ ట్యాగ్‌లైన్‌తో శ్రీచక్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. గ్రాండ్ విజువల్స్, ఎస్ఎస్ థమన్ పవర్ ఫుల్ మ్యూజిక్, ఓంకార్ సిగ్నేచర్ స్టోరీ టెల్లింగ్‌తో, శ్రీచక్రం యూత్, కుటుంబ ప్రేక్షకులను అల రించే మాస్ థియేట్రికల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044